

ఎన్నికల ముందు వైసీపీ నాయకులు చెబుతున్న మాట ఒక్కటే.. మీకు ఎవరు మంచి చేశారో వారికే ఓటేయాలని.. మంచి చేయడం ఏమిటి.. ఒక సీఎంగా ప్రజల బాగోగులు చూసుకోవడం ఆయన విధి.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమూ ఆయన బాధ్యతే.. ఏ సీఎం వచ్చినా అదే చేస్తారు.. జగన్ పాలనకు ముందు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదా.. ఆరోగ్యశ్రీ లేదా పింఛన్లు లేవా.. పంట నష్టపరిహారాలు లేవా అన్నీ ఉన్నాయి..నాటి పథకాల పేర్లు మార్చి నేడు ప్రచార ఆర్భాటానికి ఆయనే చేసినట్టు చెప్పుకుంటున్నారు.. మన మాట తప్పని.. మడమ తిప్పని సీఎంగారు.. ఆ పథకాలైనా సక్రమంగా అమలు చేశారా అంటే అదీ లేదు.. ఈ ఏడాది ఎన్నికల ముందు చేస్తూ సుమారు ఐదు పథకాలకు బటన్ నొక్కేశారు కానీ.. నేటికీ రూపాయి పడలేదు.. దీంతో గత రెండు నెలలుగా లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.. ఈ రోజుకీ బ్యాంకుల ముందు క్యూకడుతూనే ఉన్నారు పాపం జనం..

ఇస్తానంటారు.. ఇవ్వరంతే!



నేను ఐదు ఎకరాలు కౌలు తీసుకుని సాగు చేశా. గత సార్వాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పంట పూర్తిగా నష్టపోయా. అదే సీజన్‌లో పరిహారం అందుతుందని భావించా. మార్చిలో సీఎం బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. డబ్బులు మాత్రం మా ఖాతాల్లో పడలేదు. - **దువ్వా తాతాజీ, కౌలురైతు, గొల్లప్రోలు**

ఒక్క రూపాయీ జమ కాలేదు!

- బటన్ నొక్కారు.. సొమ్ములు పడలేదు
- ఖాతాల్లో డబ్బులు వేశామంటూ ఆర్భాటం
- ప్రతి సభలోనూ జగన్ ప్రగల్భాలు
- నెలలు గడుస్తున్నా ఎదురుచూపులే
- బ్యాంకులు చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణ

పిఠాపురం, మే 3: బటన్ నొక్కితే సొమ్ములు నేరుగా మీ ఖాతాల్లోకి పడిపోతున్నాయి.. ఇది జగన్ మాట. నమ్మొద్దు.. అంతా మోసం గురూ ఒక్క రూపాయి పడలేదు.. ఇది లబ్ధిదారుల మాట.. సీఎం హోదాలో జగన్ ఎక్కడికి వెళ్లి సభ పెట్టినా, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జరిగిన సిద్ధం సభలు, ప్రస్తుతం జరుగుతున్న ప్రచార సభల్లో చెప్పే మాట ఒక్కటే ..దేశంలో ఎక్కడా లేని విధంగా కోట్లాది రూపాయలను బటన్ నొక్కి నేరుగా మీ ఖాతాల్లో వేస్తున్నాం అని.. వాస్తవంలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రోజులు గడిచిపోయాయి. నెలలు దాటుతున్నాయి. ఈ ఏడాది బటన్ నొక్కినా నిధులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు చేరలేదు. ఈ ఏడాది జనవరి 1 నుంచి మార్చి 18న ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకూ తొమ్మిది పథకాలకు జగన్ బటన్‌లు నొక్కారు. ఇందులో ఐదు పథకాలకు సంబంధించి నేటి వరకూ ఒక్క రూపాయి లబ్ధిదారుల ఖాతాలకు జమ కాలేదు. ఆసరా నిధులు 50 శాతం మందికి మాత్రమే పడ్డాయి. సీఎం బటన్ నొక్కి మీ ఖాతాలకు సొమ్ములు వేశామని చెప్పడంతో గత రెండు నెలలుగా లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. అసలు సొమ్ములు విడుదల చేస్తే కదా పడేది అంటూ కొందరు బ్యాంకర్లు సమాధానమిస్తున్నారు. ప్రచారంలో భాగంగా అధికార పార్టీ నాయకులు తాము వివిధ పథకాల కింద సొమ్ములు వేశామని చెబుతుంటే ఖంగుతినడం లబ్ధిదారుల వంతవుతోంది. పలు చోట్ల వైసీపీ నేతలను ప్రజలు ఇదే విషయంపై నిలదీస్తున్నారు.

ఆసరాకు..100 రోజులు

డ్వాక్రా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణ మొత్తాలను మాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మడతేశారు. దాన్ని నాలుగు విడతల్లో తీరుస్తామంటూ ప్రకటించి ఏటా కొంత మొత్తంలో నిధులను విడుదల చేయడం ఆరంభించారు. నాలుగో విడతగా నిధులను జనవరి 23న జగన్ విడుదల చేశారు. కాకినాడ జిల్లాలో 37,525 గ్రూపుల్లోని 3,76,071 మంది మహిళలకు రూ.300.74 కోట్లు, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 31,093 సంఘాలకు రూ.254.25 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 32,707 సంఘాలకు రూ.276.47 కోట్లు బటన్ నొక్కి విడుదల చేసినట్టు ప్రకటించారు. ఈ మేరకు వైసీపీ నాయకులు సమావేశాలు పెట్టి మహిళలను భారీగా తరలించి ప్రచారం చేశారు. నమూనా చెక్కులు అందించారు. నేటికీ 50 శాతం లబ్ధిదారులకు సొమ్ములు పడలేదు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా మాత్రమే నిధులు రావడంతో ఆయా వర్గాలకే సొమ్ములు పడినట్టు చెబుతున్నారు. మిగిలిన వారికి 100 రోజులైన్నా సొమ్ములు రాలేదు.

దా..రుణం.. ఏడు నెలలైంది?

బ్యాంకులు, సహకార సంఘాల నుంచి రూ.లక్ష లోపు వ్యవసాయ స్వల్పకాలిక పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలను వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తే వడ్డీ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం తిరిగి చెల్లిస్తోంది. ఏటా అక్టోబర్‌లో ఈ నిధులు విడుదల చేసేవారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న బటన్ నొక్కి విడుదల చేశారు. ఐదు నెలలు ఆలస్యంగా నిధులు విడుదల చేసినా లబ్ధిదారులకు అందలేదు. వడ్డీ రాయితీ కాకినాడ జిల్లాలో 34,270 మంది రైతులకు రూ.5.35 కోట్లు, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 35,707 మంది రైతులకు రూ.5.37 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 30,714మందికి రూ5.86 కోట్లు సీఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. రెండు నెలలు దాటినా ఒక్కరికా రూపాయి పడలేదు.

జగనన్న విద్యాదీవెనేది..

వృత్తి విద్యా కోర్సులు, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన ద్వారా ప్రభుత్వం ఫీజుల సొమ్మును వాయిదా రూపంలో వారి తల్లుల ఖాతాలకు జమ చేస్తోంది. ఈ ఏడాది మొదటి విడతగా మార్చి 1న కాకినాడ జిల్లాలోని 41,474 మంది విద్యార్థులకు సంబంధించి 37,196 మంది తల్లుల ఖాతాలకు రూ.28.84 కోట్లు, అంబేడ్కర్ కోనసీమ జిల్లా లో 33,502 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ.25.80 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 31,926 మంది విద్యార్థులకు రూ.24.09 కోట్లను సీఎం జగన్ బటన్ నొక్కి తల్లుల ఖాతాలకు మళ్లించినట్టు చెప్పారు. ఈ సొమ్ములు తల్లుల ఖాతాలకు చేరలేదు. దీంతో ఎక్కడికక్కడ విద్యా సంస్థలు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తెస్తుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల అప్పులు చేసి ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి నెలకొంది. రెండు నెలలు దాటినా ఇంకా సొమ్ములు పడలేదు.

అన్నదాతకు పరిహారమేది..

సార్వా, రబీ సమయాల్లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు అదే సీజన్ ముగిసేలోగా పంట నష్టపరిహారం(ఇన్‌పుట్ సబ్సిడీ) అందిస్తామని జగన్ ప్రగల్భాలు పలికారు. కరవు కారణంగా నష్టపోయిన వారికి పరిహారం ఎగ్గొట్టారు. గతేడాది డిసెంబరులో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో సార్వా రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారందరికీ సీజన్ ముగిసేలోగా పరిహారం అందిస్తామని ప్రకటించారు. రెండు నెలలు ఆలస్యంగా మార్చి 6న కాకినాడ జిల్లాలో 13,540 హెక్టార్లలో పంటలు నష్టపోయిన 29,370 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.23.05 కోట్లు, కోనసీమ జిల్లాలో 11,669 హెక్టారలో పంటలు నష్టపోయిన 23,379 మంది రైతులకు రూ.20.25 కోట్లు, తూర్పుగోదావరి జిలాల్లో 11,854 హెక్టార్లలో పంటలు నష్టపోయిన 31,926 మంది రైతులకు 17.83 కోట్లను జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. 20 రోజులు గడిచినా పంట నష్టపరిహారం రాలేదు.

వైఎస్ఆర్ చేయూత ఏదన్నా?

వైఎస్ఆర్ చేయూత కింద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 45-60 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన మహిళలకు ఏటా రూ.18,500 అందిస్తున్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మూడు నెలలు ముందుగానే సీఎం జగన్ బటన్ నొక్కి శారు.కాకినాడ జిల్లాలో 1,01,759 మంది మహిళలకు రూ.190.80 కోట్లు, కోనసీమ జిల్లాలో 89,619 మందికి 168.03 కోట్లు, తూర్పు గోదావరి జిల్లాలో 85,311 మందికి 159.96 కోట్లు విడుదల చేసినట్టు ప్రకటించారు. 56 రోజులు గడిచినా మహిళల ఖాతాలకు ఒక్క రూపాయి జమ కాలేదు. ఎన్నికల పుణ్యమా అని తమకు డబ్బులు ముందే ఇస్తున్నారని భావించిన మహిళలకు నిరాశే మిగిలింది.

చేయూత రాలేదు



వైఎస్సార్ చేయూత ద్వారా రూ.18,500 మా ఖాతాలకు జమ చేశామన్నారు. మీటింగ్‌కు రమ్మని పిలిచి మీ డబ్బులకు జగన్ బటన్ నొక్కారు, సొమ్ములు వస్తాయని చెప్పారు. రెండు నెలలు కావస్తోంది. నేటికీ రాలేదు. బటన్ నొక్కినా నిధులు పడకపోవడం ఏంటో మరి.
వి.చక్రమ్మ, పిఠాపురం

అందని ఈబీసీ నేస్తం..

ఈబీసీ నేస్తం ద్వారా అగ్రవర్ణాల పేదలకు ఏటా రూ.15వేలు అందించే పథకం కింద సీఎం జగన్ మార్చి 14న బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. జిల్లాలో 9,516 మందికి రూ.14.27 కోట్లు, కోనసీమ జిల్లాలో 11,496 మందికి రూ.17.24 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 16,771 మందికి రూ.25.15 కోట్లు వారి ఖాతాలకు జమ చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకూ ఖాతాలకు సొమ్ములు చేరలేదు. బటన్ నొక్కి 50 రోజులు గడిచినా నేటికి అదే పరిస్థితి.

ప్రచార ఆర్భాటమే..

వివిధ పథకాల కింద బటన్ నొక్కి నిధులు విడుదల ప్రచార ఆర్భాటం కోసం తప్ప ఆయా వర్గాలకు లబ్ధి చేకూర్చాలన్నది జగన్ లక్ష్యం కాదని పలువురు విమర్శిస్తున్నారు. నిధుల విడుదలను ఎన్నికల తేదీ ముందు వరకూ నిలిపివేసి రెండు, మూడు రోజులు ముందుగా విడుదల చేసి రాజకీయంగా లబ్ధి పొందాలన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు. ఇలా చేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని తెలిసినా అదే మార్గాన్ని ఎంచుకున్నారు. ఒకవేళ ఎవరైనా అందుకు అభ్యంతరం తెలిపితే నెపాన్ని ప్రతిపక్షాలపైకి నెట్టి వేయాలని వైసీపీ నేతలు భావిస్తున్నట్టు చెబుతున్నారు. పింఛన్ లబ్ధిదారులను కష్టాలపాలు చేస్తున్నట్టే.. బటన్ నొక్కి నిధులు విడుదల చేశామని చెప్పి ఆయా పథకాల లబ్ధిదారులను జగన్ బ్యాంకులు చుట్టూ తిరిగేలా చేస్తున్నారు.

ఐదేళ్లుగా అన్నదాతకు వత్రీయే!


'తూర్పు'న రూ.255 కోట్లు.. కాకినాడలో రూ.27 కోట్లు బకాయి

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)/సామర్లకోట, మే 3: ధాన్యం సేకరణ ఏటికేడు తీసికట్టే ఉంటోంది. ప్రతి సీజన్‌లోనూ ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం లక్షల మెట్రిక్ టన్నుల్లో ఉంటుంది. కొనుగోలు చేసేది తూతూమంత్రంగా వేల టన్నుల్లోనే కొనుగోలు చేసి మమ అనిపిస్తున్నారు.తాజా దాళ్వా సీజన్‌లోను ఇదే తంతు కొనసాగుతోంది.అరకొరగా సేకరించిన ధాన్యానికి సొమ్ములు జమ చేయడంలో వైసీపీ ప్రభుత్వం రైతులకు చుక్కలు చూపెడుతోంది. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలన్నీ నీటిమూటలుగా మిగిలిపోయాయి. టీడీపీ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేవి. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసినా డబ్బు ఎప్పుడు అందుతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 55,315 హెక్టార్లలో వరిసాగు ఉండగా ఈ రబీ సీజన్‌లో 4.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. అందులో 3.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సివిల్ సప్లయిస్ ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 94 శాతం కోతలు పూర్తయి ధాన్యం కళ్లాలోనూ, రోడ్లపై, మిల్లుల వద్ద ఉంది. ప్రభుత్వం ఇప్పటి వరకూ కేవలం 82,871 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. దీనికి రూ.410 కోట్లకు పైగా రైతులకు చెల్లించాల్సి ఉండగా, ఇంత వరకూ రూ.155 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇంకా రూ.255 కోట్లు పెండింగ్ ఉంది. అది కాకుండా 2.4 లక్షల టన్నుల వరకూ ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ఇదంతా ఎప్పుడు కొనుగోలు చేస్తారో తెలియని పరిస్థితి. కాకినాడ జిల్లాలో ప్రస్తుత దాళ్వా సీజన్‌లో రైతుల నుంచి 1.92 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనుగోలు చేయాలని సివిల్ సప్లయ్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించింది. శుక్రవారం నాటికి జిల్లాలో సీజన్ మొదలై నెల రోజులపైబడింది. కొనుగోలు చేసింది కేవలం 16,235 మెట్రిక్ టన్నులు మాత్రమే. రైతులకు రూ.35.48 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికి రూ.8.97 కోట్లు మాత్రమే చెల్లించారు. ఇంకా రూ.26.51 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.



ఎప్పటికి కొంటారో : బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం

నేడు కాకినాడలో చంద్రబాబు పర్యటన



కాకినాడ సిటీ, మే 3: టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం కాకినాడలో పర్యటించనున్నారు. కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారు. ఏలూరు జిల్లా నూజివీడు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 6 గంటలకు కరప మండలం నడకుదురులో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నడకుదురు జంక్షన్‌లోని కుసుమసత్య కన్వెన్షన్ హాల్‌కు చేరుకుంటారు. సాయంత్రం 6.30 గంటలకు రోడ్‌షోగా బయలుదేరి కాకినాడ సిటీ అన్నమ్మ ఘాటీ సెంటర్, జగన్నాథపురం బ్రిడ్జి మీదుగా సినిమారోడ్ సంతచెరువు సెంటర్ వద్ద ప్రజాగళం సభ ప్రదేశానికి చేరుకుంటారు. అక్కడ పార్టీ నాయకుల పరిచయాలు, పార్టీలో పలువురి చేరికలు ఉంటాయి. అనంతరం రాత్రి 8.30 నుంచి 9.55 గంటల వరకు సంతచెరువు సెంటర్‌వద్ద ప్రజాగళం సభ జరగనుంది. రాత్రి 10 గంటలకు ఏడీబీ రోడ్‌లోని కొప్పవరం జంక్షన్‌లో బస చేస్తారు. 5వ తేదీ ఉదయం 9.20 గంటలకు హెలిపాడ్ వద్దకు చేరుకుని 9.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లనున్నారు.

6న ప్రధాని మోదీ రాక



- రాజమహేంద్రవరం రూరల్ వేమగిరి వద్ద బహిరంగ సభ
- భారీగా ఏర్పాట్లు- ట్రాఫిక్ మళ్లింపునకు చర్యలు

7

మూడో రోజూ విలపింఛన్

జిల్లాలో 2509 ఖాతాలు ఫెయిల్యూర్

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ మొదలై మూడు రోజులైనా ఇంకా 50 శాతం మందికి కూడా చేతికి సొమ్ము అందలేదు. మూడు రోజుల నుంచీ అవ్వాతాతలను జగన్ ముప్పుతిప్పలు పెడుతున్నారు. శుక్రవారం కూడా ఆ కష్టాలు తప్పలేదు. ఉదయమే బ్యాంకుల వద్దకు చేరుకున్న పండుటాకులు ఎండ తీవ్రతకు అల్లాడిపోయారు. బ్యాంకు ఖాతాకు ఫోన్ నెంబరు లింక్ కాకపోవడం, ఆధార్ అనుసంధానం కాకపోవడం, పాన్ కార్డు లేకపోవడం వంటి సమస్యలతో సతమతమయ్యారు. మరికొందరు చాలా ఏళ్ల కిందట సంతకాలు చేయడంతో ఇప్పుడు వారి సంతకాల్లో తేడాలు వచ్చి డబ్బులు డ్రా చేసుకోవడానికి లేకుండాపోయింది. జిల్లాలో సగం మంది లబ్ధిదారులకు కూడా సొమ్ము చేతికి అందలేదు. జిల్లాలో మొత్తం 2509 మందికి అకౌంట్ ఫెయిల్యూర్ వచ్చింది. దీంతో వారి ఖాతాల్లో సొమ్ము జమ కాలేదు. ఆ సొమ్ములు వెనక్కు ప్రభుత్వానికి వెళ్లిపోయాయి. వాటిని శనివారం సచివాలయ సిబ్బంది ఖాతాల్లో జమ చేస్తారు.ఈ తంతు రాత్రి వరకూ జరుగుతుంది. ఆదివారం బ్యాంకులకు సెలవు. దీంతో ఖాతాల్లో జమ అయిన సొమ్మును ఆయా సచివాలయాల సిబ్బంది సోమవారం డ్రా చేసి లబ్ధిదారులకు నేరుగా అందజేస్తారని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ శనివారం సచివాలయ సిబ్బంది ఖాతాల్లో జమ కాకుంటే బుధవారం వరకూ లబ్ధిదారులకు పంపిణీ చేసే అవకాశం ఉంది. నెల సమయం ఉన్నా లబ్ధిదారుల ఖాతాల స్థితిగతులపై జగన్ ప్రభుత్వం కసరత్తు చేయకుండా ఉద్దేశపూర్వకంగా వ్యవహరించడంతోనే తమకు ఈ తిప్పలు వచ్చాయని లబ్ధిదారులు వాపోతున్నారు. గత నెల మాదిరిగా సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయిస్తే ఈ బాధలు ఉండేవి కావని, ప్రభుత్వం అలా ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నారు.

ఈవీఎంలలో బ్యాలెట్ పత్రాలు

రాజమహేంద్రవరం సిటీ, మే 3: జిల్లాలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఈవీఎం యూనిట్స్ లో బ్యాలెట్ పత్రాలు జోడించే కమిషనింగ్ ప్రక్రియ ఆయా నియోజకవర్గాల పరిధిలో నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి మాధవీలత తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఆర్వో ఎన్‌తేజ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రక్రియను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో ఉన్న 1577 పోలింగ్ కేంద్రాల కోసం 1895 బ్యాలెట్ యూనిట్స్ , 1895 కంట్రోల్ యూనిట్స్ , 2050 వివి పాట్స్ కమిషనింగ్ చేయడం జరిగిందన్నారు. అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్స్‌లో బ్యాలెట్ పత్రాలు జోడించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 21 బెల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో కమీషనింగ్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. అనపర్తిలో 228 పోలింగ్ కేంద్రాలకు 273 బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్స్ , 296 వీవీ పాట్స్ , రాజానగరంలో 216 పోలింగ్ కేంద్రాలకు 259 బ్యాలెట్ యూనిట్స్, 259 కంట్రోల్ యూనిట్స్ , 280 వీవీ పాట్స్, రాజమహేంద్రవరం సిటీలో 237 పోలింగ్ కేంద్రాలకు 285 బ్యాలెట్ యూనిట్స్ ,285 కంట్రోల్ యూనిట్స్, 310 వీవీ పాట్స్, రాజమహేంద్రవరం రూరల్‌లో 267 పోలింగ్ కేంద్రాలకు 324 బ్యాలెట్ యూనిట్స్ , 324 కంట్రోల్ యూనిట్స్, 348 వీవీ పాట్స్ , కొవ్వూరు నియోజకవర్గంలో 176 పోలింగ్ కేంద్రాలకు 211 బ్యాలెట్ యూనిట్స్, 211 కంట్రోల్ యూనిట్స్, 228 వీవీ పాట్స్ , నిడదవోలులో 205 పోలింగ్ కేంద్రాలకు 246 బ్యాలెట్ యూనిట్స్, 246 కంట్రోల్ యూనిట్స్, 266 వీవీ పాట్స్, గోపాలపురంలో 248 పోలింగ్ కేంద్రాలకు 297 బ్యాలెట్ యూనిట్స్, 297 కంట్రోల్ యూనిట్స్ , 322 వీవీ ప్యాట్స్ కమిషనింగ్ చేసినట్టు మాధవీలత తెలిపారు.

వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

- రెచ్చిపోయిన గంజాయి, బ్లేడ్‌బ్యాచ్‌లు
- యువత జీవితాలను నాశనం చేశారు
- ఓటెవరికి వేయాలో ప్రజలకు తెలుసు
- కూటమి గెలుపు ఖాయం
- అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి



మీకు బస్ ప్రయాణం ఉచితం : రాజమహేంద్రవరం 27వ డివిజన్‌లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణంపై వివరిస్తున్న రూరల్ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి

కడియం/రాజమహేంద్రవరంరూరల్, మే 3 : వైసీపీ అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతవుతాయని రాజమహేంద్రవరం రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరం 27వ డివిజన్‌లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆయన కుమార్తె కంఠమనేని శిరీషతో కలిసి మీ ఇంటికి మీ గోరంట్ల కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను పలకించారు. నియోజకవర్గంలో గంజాయి, బ్లేడ్‌బ్యాచ్, రౌడీయిజం ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. స్థానిక వైసీపీ నాయకులు యువతను చెడు వ్యసనాల బాట పట్టిస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో గంజాయి, మాఫియా, సెటిల్‌మెంట్లు, రౌడీయిజం పెరిగిపోయాయన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించకపోగా వారి జీవితాలను నాశనం చేశారన్నారు. గత టీడీపీ హయాంలో ఇటువంటి పరిస్థితి ఏనాడు లేదన్నారు.టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతా మన్నారు. గంజాయి, రౌడీ మూకలను తరిమికొడతామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారని డిగ్రీ పూర్తి చేసుకున్న యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగభృతి కల్పిస్తామన్నారు. పేద బడుగు, బలహీనవర్గాలకు అన్ని వర్గాలకు అనుకూలంగా ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో ప్రగతి సాధించాలంటే ఎన్డీయే కూటమిని బలపరిచిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైనా ఓటేసి విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.టీడీపీ నాయకులు పి.దుర్గాంజనేయులు,కుప్పిశెట్టి చిన్ని సారథ్యంలో ప్రజాగళం పేరుతో విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



వడివడిగా : రాజమహేంద్రవరం రూరల్‌లో ప్రచారం చేస్తున్న రూరల్ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, చిత్రంలో ఆయన కుమార్తె కంఠమనేని శిరీష, టీడీపీ నాయకులు



మర్చిపోవద్దు.. మీ ఓటు సైకిల్‌కే వేయండి : రాజమహేంద్రవరంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న రూరల్ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, కుమార్తె కంఠమనేని శిరీష

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం. 2

పాఠకుని పూర్తి పేరు : ....
డోరు నెంబరు : .... వీధి పేరు : ....
గ్రామం/పట్టణం : .... మండలం : ....
జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : ....ఫోన్ నెం. ....

తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. తుని				
2. జగ్గంపేట				
3. ప్రత్తిపాడు				
4. పెద్దాపురం				
5. పిఠాపురం				
6. కాకినాడ సిటీ				
7. కాకినాడ రూరల్				
8. అనపర్తి				
9. రాజానగరం				
10. రాజమండ్రి రూరల్				
11. రాజమండ్రి సిటీ				
12. రంపచోడవరం				
13. రామచంద్రపురం				
14. మండపేట				
15. కొత్తపేట				
16. పి. గన్నవరం				
17. రాజోలు				
18. అమలాపురం				
19. ముమ్మిడివరం				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : డోరు నెం. 114-2-485/2, దివాన్‌చెరువు టు వెలుగుబంద రోడ్, పాలచర్ల గ్రామ పంచాయితీ, రాజానగరం మండలం, రాజమండ్రి - 533102.

షరతులు వర్తిస్తాయి


ఎన్ఆర్ఐ కిషోర్ బలుసు

అరాచకాలు చూడలేక..

- కూటమికి మద్దతుగా ఆస్ట్రేలియా నుంచి వచ్చాం..
- చంద్రబాబు సారథ్యంలోనే ఉద్యోగాల కల్పన

ఆలమూరు, మే 3: రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచకం చూడలేక విదేశాల్లో ఉన్న వారందరూ ఇక్కడి వచ్చి టీడీపీ తరఫున ప్రచారం చేస్తున్నట్టు ఎన్ఆర్ఐ (ఆస్ట్రేలియా) కిషోర్ బలుసు చెప్పారు. గత 20 రోజులుగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ప్రచారం చేశామని, ప్రస్తుతం సొంత నియోజకవర్గం కొత్తపేటలో కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో శుక్రవారం జరిగిన బండారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషోర్ మీడియాతో మాట్లాడారు. తనది ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామం అని, 20ఏళ్ల క్రితమే ఆస్ట్రేలియాలో స్థిరపడ్డామన్నారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలనతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఇక్కడికి వచ్చి ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఏపీలోని యువతకు లక్ష ఉద్యోగాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చంద్రబాబునాయుడుతో ఆదివారం విశాఖలో ఎన్ఆర్ఐలతో జరిగే సమావేశంలో తాము లక్ష ఉద్యోగాల హామీ ఇస్తామని కిషోర్ చెప్పారు.

దటీజ్ బాలయోగి..

ఉప్పలగుప్తం:



లోక్‌సభ సభ్యునిగా ప్రజలతో మమేకమైన తీరు జీఎంసీ బాలయోగికి మాత్రమే ప్రత్యేకం. ప్రస్తుతం ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మధ్య సంబంధాలు అంతంతమాత్రమే. తమ నియోజకవర్గాల్లో కార్యక్రమాలకు ఎమ్మెల్యేలు ఎంపీలను దూరంగానే ఉంచుతున్నారు. ఒకే పార్టీకి చెందిన వారైనా గ్రూపు రాజకీయాలు మామూలే. కార్యకర్తలు సైతం రెండు గ్రూపులుగా విడిపోవడం మనం చూస్తున్నాం. బాలయోగి విషయానికి వస్తే ఆయన రూటే సెపరేటు. ప్రతివారం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన ఎమ్మెల్యేతో కలిసి తిరిగేవారు. సమస్యలపై ఆరా తీసేవారు. ఎవరైనా ఆయనను ఆహ్వానిస్తే స్థానిక ఎమ్మెల్యేను అడిగారా అని ప్రశ్నించేవారు. సమావేశాల్లో స్థానిక సర్పంచ్ లేకపోతే ఆయన వచ్చే వరకు కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ససేమిరా అనేవారు. లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నా ఇదే పద్ధతిని ఆయన అవలంబించారు. అమలాపురం కాటన్ గెస్ట్ హౌస్‌లో రాత్రి సమయాల్లో పాత్రికేయులతో ముచ్చటించేవారు. విషయాలు తెలుసుకునేవారు. దేశ రాజధాని నుంచి నియోజకవర్గానికి వచ్చిన ప్రతిసారీ తన వెంట ఒక కేంద్ర మంత్రిని తీసుకుని వచ్చేవారు. కోనసీమలో ప్రధాన సమస్యలు ఆ రోజు పత్రికల్లో ప్రచురితమయ్యేలా పాత్రికేయులకు ఉప్పందించేవారు. మరుసటి రోజు సమావేశంలో పత్రికలను మంత్రి ముందుంచేవారు. తక్షణం సమస్య పరిష్కారానికి మంత్రి నుంచి నిధుల మంజూరు సాధించేవారు. ఏ గ్రామానికి వెళ్లినా ఎక్కువ మందిని పేర్లతో పలకరించేవారు. లోకసభ స్పీకర్‌గా కూడా అదే బాణీ కొనసాగించారు. దటీజ్ బాలయోగి.


అప్పటి అల్లవరం ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరితో కలిసి గ్రామాల్లో పర్యటిస్తున్న బాలయోగి

ఓటర్లు / వస్తున్నారు..!

వయ్యా పోలింగ్ బూత్



అక్కడి వారు ఇక్కడకు

వలస ఓటర్లకు గాలం..

అన్వేషణలో ప్రధాన రాజకీయ పార్టీలు

ప్యాకేజీలు ఇచ్చేందుకు అభ్యర్థులు సిద్ధం

ఇప్పటికే రైలు, బస్ టిక్కెట్లు రిజర్వేషన్లు

ఎన్నికలపై ఆసక్తి ప్రదర్శిస్తున్న వలస ఓటర్లు

బంధుమిత్రులతో రాయబారాలు

వలస ఓటర్లకు ప్రత్యేక ప్యాకేజీలు..





అమలాపురం టౌన్, మే 3: దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఎన్నికల తేదీ నాటికి ఆయా నియోజకవర్గాలకు తీసుకువచ్చే విధంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్ సహా వివిధ కీలక నగరాలు, పట్టణాలకు వలసలు వెళ్లిన కుటుంబాల ఓట్లను అన్వేషించడంపై టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులు దృష్టి సారించారు. ఏ ఒక్క ఓటునూ వదులుకోకూడదని పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ప్యాకేజీల వరంగా ఆయా ప్రాంతాల్లోని ఓటర్లను తమ తమ నియోజకవర్గాలకు రప్పించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న పేర్ల ఆధారంగా వారు ఎక్కడున్నదీ బంధుమిత్రులను అడిగి తెలుసుకుంటూ వారిని రప్పించేందుకు రైల్వే, ఆర్టీసీ, ప్రైవేటు బస్సులకు కూడా అప్పుడే టిక్కెట్లు రిజర్వేషన్ చేయించే పనిలో అభ్యర్థుల తాలూకా అనుచరగణాలు నిమగ్నమయ్యాయి.

ఈ నెల 13న పోలింగ్ జరగనుంది. జిల్లాలో అమలాపురం లోక్‌సభతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికలు జరుగుతున్నందున అభ్యర్థులు ప్రతి ఓటునూ విలువైనదిగా పరిగణిస్తున్నారు. ఎంత దూరాన ఉన్నా వచ్చి ఓటు వేయాలని వారి అనుచరులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ముమ్మిడివరం, కొత్తపేట అసెంబ్లీల టీడీపీ అభ్యర్థులు దాట్ల బుచ్చిబాబు, బండారు సత్యానందరావు ఇప్పటికే హైదరాబాద్ వెళ్లి వలస ఓటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈసారి కచ్చితంగా జిల్లాకు వచ్చి ఓట్లు వేస్తామని వారంతా హామీ ఇచ్చారు. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన యువకులు రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని గుర్తించి స్వచ్ఛందంగానే ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని టీడీపీ నాయకులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాకపోవడంతో ఐదేళ్ల కాలంలో జిల్లా నుంచి వేలాది కుటుంబాలు హైదరాబాద్‌తో పాటు వివిధ ముఖ్య పట్టణాలకు వలస వెళ్లి ఉపాధి పొందుతున్నారు. వారితో పాటు ఉద్యోగ రీత్యా బెంగళూరు, చెన్నై, ముంబై వంటి ముఖ్య నగరాల్లో ఉన్న వారిని గుర్తించి వారి ఓట్లు వేయించుకునేందుకు ప్రధాన పార్టీలు పోటీపడుతున్నాయి. చివరకు విదేశాల్లో ఉన్న వారిని స్వదేశానికి రప్పించే ప్రయత్నాలు ఒకపక్క జరుగుతుండగా.. పార్టీలపై అభిమానంతో సెలవులు పెట్టుకుని వచ్చేందుకు మరికొందరు సిద్ధపడుతున్నారు. కోనసీమ వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లోని వలస ఓటర్లను గుర్తించే పనిలో కొన్ని బృందాలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు వలస వెళ్లిన వారి సంఖ్య 50 వేలు వరకు ఉండవచ్చని అంచనా. వారితో పాటు దేశ, విదేశాలు, వివిధ పట్టణాల్లో ఉన్నవారి సంఖ్య కూడా వేలల్లోనే ఉంది. వారిలో కొందరితో ఫ్యామిలీ ప్యాకేజీతో పాటు వ్యక్తిగత ప్యాకేజీలు మాట్లాడుకుని రప్పిస్తున్నారు. రైలు, బస్సు టిక్కెట్లను అడ్వాన్స్ బుకింగ్ చేస్తూ వారిని ఆకట్టుకుంటున్నారు. ఒక్కో నియోజకవర్గంలో వలస ఓటర్లు 6 వేల నుంచి 10 వేలకు పైగా ఉండవచ్చని రాజకీయ పార్టీల అంచనా. కచ్చితంగా తమ పార్టీకి ఓటేస్తారనే నమ్మకం ఉన్న వ్యక్తులను వారి బంధువుల ద్వారా గుర్తించి రప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రాజోలు, కొత్తపేట, గన్నవరం, ముమ్మిడివరం, అమలాపురం, మండపేట నియోజకవర్గాలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న టీడీపీ, వైసీపీ, జనసేన అభ్యర్థులు ప్యాకేజీలు సిద్ధం చేసి వలస ఓటర్లను రప్పించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆయా పార్టీల తరఫున అభ్యర్థించడం ద్వారా ఓటర్లు ఇక్కడకు వస్తే వారికి ఖర్చులు తగ్గడంతో పాటు కుటుంబ సభ్యులతో రెండు రోజుల పాటు గడిపే అవకాశం ఉండటంతో వారు కూడా ఈ ఎన్నికల పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఈ సారి జరిగే ఎన్నికలకు కొందరు అభిమానంగా తామే వచ్చి ఓటు వేస్తామని అభ్యర్థులకు వర్తమానాలు పంపిస్తున్నారు. మరికొందరికైతే నజరానాలు ఇచ్చేందుకు కూడా నాయకులు సిద్ధపడుతున్నారు.

ఖైదీలకూ ఓటు హక్కు



పెద్దాపురం, మే 3 : రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్లు నిండిన భారతీయులకు ఓటుహక్కు ఉంటుంది. అయితే వివిధ కారణాలతో జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఓటుహక్కు ఉంటుందా.. ఉండదా అనే ప్రశ్న చాలామందికి తలెత్తుతుంది. అయితే ఖైదీలు కూడా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశముంది. పలు నేరాల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీలు ప్రివెంటీవ్ డిటర్మినేషన్ పద్ధతిలో ఓటు వేయవచ్చు. నియోజకవర్గం పేరును సూచిస్తూ తాము ఓటర్లమని పోలింగ్ బూత్, ఓటరు క్రమసంఖ్యతో ఓటువేసే అవకాశం కల్పించాలని రాత పూర్వకంగా జైలర్‌ను కోరాలి. ఖైదీలు సూచించిన ప్రాంతాల నుంచి పోస్టల్ బ్యాలెట్‌ను తెప్పించి ఓటు వేసే అవకాశం కల్పిస్తారు.

అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం

పార్లమెంట్ నమూనాలో ఆర్డీవో కార్యాలయం



(ఆంధ్రజ్యోతి-అమలాపురం):


నల్లా రెడ్డినాయుడు


కుసుమ కృష్ణమూర్తి


బీఎస్ మూర్తి


ఏజేవీబీ మహేశ్వరరావు


జీఎంసీ బాలయోగి


జి.విజయకుమారి


కేఎస్ఆర్ మూర్తి


జీవీ హర్షకుమార్


పండుల రవీంద్రబాబు


చింతా అనురాధ

పార్లమెంట్‌లో అసెంబ్లీలు

అమలాపురం(ఎస్సీ), కొత్తపేట, రామచంద్రపురం, మండపేట, రాజోలు(ఎస్సీ), పి.గన్నవరం(ఎస్సీ), ముమ్మిడివరం.

చమురు క్షేత్రాలతో అంతర్జాతీయ ఖ్యాతి

9 సార్లు కాంగ్రెస్, ఆరుసార్లు టీడీపీదే హవా..

దళిత యోధుల గడ్డ

ప్రముఖ నేతలను అందించిన అమలాపురం పార్లమెంట్

విశిష్టతల సమాహారం

అమలాపురం ఎస్సీ రిజర్వుడు లోక్‌సభ నియోజకవర్గం అపార సంపదనిచ్చే చమురు క్షేత్రాల ద్వారా అంతర్జాతీయ చిత్రపటానికెక్కింది. ఆప్యాయతా అనురాగాలను పంచే ప్రజలు ఉన్న ఈ నియోజకవర్గంలో ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నాయి. ఒక వైపు సముద్ర తీరం, మూడువైపులా గోదావరి నదీపాయల నడుమ కేరళ తరహా అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేసే సొగసులు నియోజకవర్గం సొంతం. పాడి పంటలకు పుట్టినిల్లు. వరి, కొబ్బరితో పాటు అంతర్జాతీయంగా డాలర్ల పంట కురిపించే ఆక్వా కల్చర్ ప్రధాన పంటలు. అంతర్వేది, వాడపల్లి, అయినవిల్లి, మురమళ్ల, ద్రాక్షారామ, ద్వారపూడి, కోటిపల్లి, అప్పనపల్లి వంటి ప్రసిద్ధినొందిన పుణ్యక్షేత్రాలకు నిలయం. గాడిమొగలోని రిలయన్స్ జీఎస్‌పీఎస్, ఎస్.యానాంలోని కెయిర్న్ ఎనర్జీ, ఓడలరేవులోని ఓఎన్జీసీ చమురు క్షేత్రాలు నియోజకవర్గానికి ఎనలేని ప్రాధాన్యతను పెంచాయి. కుటీర పరిశ్రమలు, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఇక్కడి ప్రజల జీవనోపాధిలో కీలకంగా ఉన్నాయి. 216 జాతీయరహదారి, కోటిపల్లి-నరసాపురం మధ్య రైల్వేలైన్ నిర్మాణాలు ప్రగతిపథంలో కొనసాగుతూనే ఉన్నాయి. అన్ని వనరులు పుష్కలంగా ఉండడంతో జిల్లా పునర్విభజనలో భాగంగా అమలాపురం కేంద్రంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా ఆవిర్భవించింది. కాగా పార్లమెంటు నియోజకవర్గంలో రాజకీయ పార్టీల ప్రాధాన్యత కంటే సామాజికవర్గాల సమీకరణలపైనే లోక్‌సభ ఎన్నికల ఓటర్ల నాడి ఆధారపడి ఉంటుంది.

అమలాపురంలో కలెక్టరేట్





ఓటర్ల వివరాలు ఇలా..

అమలాపురం(ఎస్సీ) పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 15,24,500 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 7,55,914 మంది పురుషులు, 7,68,565 మంది మహిళలు ఉన్నారు. ఇతరులు 21 మంది ఉన్నారు. పార్లమెంటు పరిధిలో 1644 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 615 సమస్యాత్మక, 358 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

సమస్యలు ఇవీ..


కోటిపల్లి-ముక్తేశ్వరం రైల్వేలైన్ నిర్మాణ పనులు

నియోజకవర్గంలో ప్రధానమైనది తాగునీటి సమస్య. ఇందుకోసం తీరప్రాంత మండలాల్లో ప్రత్యేకమైన తాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అమలాపురం, మండపేట, రామచంద్రపురం పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి ప్రాజెక్టు ఏర్పాటు అనివార్యం. సాగునీటి కాల్వల ఆధునికీకరణ పనులు అమలు చేయాల్సి వుంది. సఖినేటిపల్లి-నరసాపురం మధ్య వారధి నిర్మించాల్సి ఉంది.

అభివృద్ధి బాటలో..

సుమారు రూ.వెయ్యి కోట్ల పైబడిన వ్యయంతో చిరకాల కల అయిన కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణం పురోభివృద్ధిలో కొనసాగుతూనే ఉంది. 216 జాతీయ రహదారి అభివృద్ధి విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.



అమలాపురం ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ నియోజకవర్గం ఆది నుంచి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. కాకినాడ ద్విసభ్య నియోజకవర్గంలో ప్రజా సోషలిస్ట్, కమ్యూనిస్ట్ పార్టీల పాలకుల ఏలుబడి నుంచి 1962లో తొలిసారిగా ఈ నియోజకవర్గం ఆవిర్భవించింది. అమలాపురం లోక్‌సభ రిజర్వ్‌డ్ స్థానం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు 15 పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో 9 పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులు ఎన్నికయ్యారు. అయిదుసార్లు తెలుగుదేశం పార్టీ నాయకులు విజయకేతనం ఎగురవేశారు. ఒకసారి వైసీపీ గెలుపొందింది. ఈ స్థానం నుంచి ఎన్నికైన వారిలో భయ్యా

మొదట్లో కాంగ్రెస్‌కు కంచుకోట

సూర్యనారాయణమూర్తి అలియాస్ బీఎస్ మూర్తి పుష్కర కాలం పాటు కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన చరిత్ర ఉంది. ఆ తర్వాత జీఎంసీ బాలయోగి రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్ హోదాలో ఈ నియోజకవర్గ కీర్తి ప్రతిష్ఠలను దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కీర్తిని గడించారు. ఇక్కడ నుంచి పోటీ చేసి గెలిచిన వారికి మళ్లీమళ్లీ పట్టం కట్టే చరిత్ర నియోజకవర్గ ఓటర్లది. బీఎస్ మూర్తి నాలుగు పర్యాయాలు, కుసుమ కృష్ణమూర్తి, జీఎంసీ బాలయోగిలు మూడేసి పర్యాయాలు ఎంపీలుగా పనిచేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అప్పట్లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కేఎస్ఆర్ మూర్తి ఇక్కడ నుంచి ఒక పర్యాయం ఎంపీగా పనిచేశారు. జీవీ హర్షకుమార్ రెండు పర్యాయాలు పనిచేశారు. దివంగత నేత బాలయోగి సతీమణి విజయకుమారి, ఏజేవీబీ మహేశ్వరరావులు ఇక్కడ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. 2009లో జరిగిన పునర్విభజనలో గత లోక్‌సభలో ఉండే అల్లవరం, తాళ్లరేవు అసెంబ్లీ నియోజకవర్గాలు గల్లంతై ఆ స్థానంలో మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలతో జిల్లాలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గంగా ఆవిర్భవించింది.

పార్లమెంట్ నియోజకవర్గ చరితం

అమలాపురం ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం నుంచి దళిత యోధులు ఎన్నికయ్యారు. ఉప ఎన్నికతో 15 పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో తొమ్మిదిసార్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు అయిదు పర్యాయాలు ఆ పార్టీ నేతలు ఎన్నికయ్యారు. 1962 నుంచి 1971 వరకు మూడు సార్లు జరిగిన ఎన్నికల్లో బీఎస్ మూర్తి కాంగ్రెస్ నుంచి ప్రత్యర్థులను ఓడించి వరుస విజయాలతో లోక్‌సభకు ఎన్నికయ్యారు. అంతకుముందే ఆయన రెండుసార్లు కాకినాడ, ఏలూరు నుంచి లోక్‌సభకు ఎన్నికైన చరిత్ర ఉంది. ఆయన స్వస్థలం మండల కేంద్రమైన మామిడికుదురు. పుష్కర కాలంపాటు కేంద్రంలో సామాజిక అభివృద్ధి, సహకారం, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసి అప్పట్లో ఓ గొప్ప దళిత నేతగా చరిత్రకెక్కారు. కాగా 1977లో తొలిసారిగా కుసుమ కృష్ణమూర్తి కాంగ్రెస్ నుంచి పోటీ చేసి బీఎల్‌డీ పార్టీకి చెందిన బీవీ రమణయ్యపై ఘన విజయం సాధించారు. తిరిగి 1980లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కుసుమ కృష్ణమూర్తి రిపబ్లికన్ పార్టీ నాయకురాలు జె.ఈశ్వరీబాయిపై కాంగ్రెస్ నుంచి ఎన్నియ్యారు. 1984లో టీడీపీ ఆవిర్భావ సమయంలో జరిగిన ఎన్నికల్లో పార్టీ నుంచి ఏజేవీబీ మహేశ్వరరావు, కుసుమ కృష్ణమూర్తి(కాంగ్రెస్)పై విజయం సాధించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన బుచ్చిమహేశ్వరరావుపై కుసుమ కృష్ణమూర్తి గెలుపొందారు. మూడేళ్లలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో టీడీపీ నుంచి జీఎంసీ బాలయోగి పోటీ చేసి కుసుమ కృష్ణమూర్తిపై విజయం సాధించారు. 1996లో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి కేఎస్ఆర్ మూర్తి కాంగ్రెస్ నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి జీఎంసీ బాలయోగిని ఓడించారు. 1998లో జరిగిన ఎన్నికల్లో కేఎస్ఆర్ మూర్తిని ఓడించి బాలయోగి విజయకేతనం ఎగురవేశారు. అప్పట్లో దేశంలోనే అత్యున్నతమైన లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించారు. తర్వాత 1999లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో బాలయోగి కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావుపై విజయం సాధించి తిరిగి లోక్‌సభాపతిగా రెండవసారి ఎన్నికయ్యారు. పదవి నిర్వహిస్తుండగానే హెలికాప్టర్ దుర్ఘటనలో 2002 మార్చి 3వ తేదీన బాలయోగి దుర్మరణం చెందారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో బాలయోగి సతీమణి జి.విజయకుమారి అత్యధిక మెజార్టీతో ఎన్నికై 2004 వరకు పదవిలో కొనసాగారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీడీపీకి చెందిన దున్నా జనార్ధనరావుపై కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన జీవీ హర్షకుమార్ విజయం సాధించారు. లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన తర్వాత 2009లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన జీవీ హర్షకుమార్ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి పి.ప్రమీలాదేవిపై విజయం సాధించి దశాబ్దకాలం పాటు నియోజకవర్గానికి ఎంపీగా కొనసాగారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండే ఈ స్థానం నుంచి ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో తొమ్మిది పర్యాయాలు ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధించిన చరిత్ర నేపథ్యంలో 2024లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ పరిస్థితి నియోజకవర్గంలో అంతంతమాత్రంగానే ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున చింతా అనురాధ టీడీపీ అభ్యర్థి హరీష్‌మాధుర్‌పై విజయం సాధించారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా ఇప్పటి వరకు 16 మంది బరిలో ఉన్నారు. అయితే ప్రధాన పోటీ మాత్రం కూటమి తరఫున టీడీపీ, వైసీపీల మధ్యే నెలకొంది.

10న డెల్టా కాలువల మూసివేత

ధవళేశ్వరం, మే3: రబీకి నీటి విడుదల అనంతరం కాల్వల పరిధిలో మరమ్మత్తులు చేపట్టడానికి వీలుగా డెల్టా కాలువలను ఈ నెల 10 సాయంత్రం మూసివేయనున్నట్లు గోదావరి డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ ఆర్.సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా చెరువులు ఈ లోపు నింపుకోవాలని ఆయన సూచించారు. సుమారు 50 రోజుల క్లోజర్ పీరియడ్‌లో కాల్వల పరిధిలో లాకులు, షెట్టర్ల మరమ్మత్తులతో పాటు పూడిక తీత పనులు చేపట్టనున్నారు. శుక్రవారం సాయంత్రం తూర్పు డెల్టాకు 100 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 500 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 3350 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను నిరసిస్తూ వైసీపీకి రాజీనామా

గోకవరం, మే3: ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో రైతులు బెంబేలెత్తుతున్నారు. భూమి ఎప్పటిలాగే మన పేరుమీద ఉందో లేదో నెల నెలా ఆన్లైన్లో చెక్ చేసుకోవాల్సిన గడ్డు పరిస్థితులు ఎదుర్కొనే రోజులు వస్తున్నాయంటూ రైతాంగం ఆందోళన చెందుతోంది. తాతలు, తండ్రులు నుంచి వారసత్వంగా వస్తున్న ఆస్తిపై జగన్‌కు హక్కులేదంటూ అన్నదాతలు బహిరంగంగానే విమర్శలకు దిగుతున్నారు. గోకవరం మండలంలోని కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, సచివాలయం మాజీ కన్వీనర్ మండిగ గంగయ్యదొర ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను నిరసిస్తూ శుక్రవారం ఆపార్టీకి రాజీనామాచేసి జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీలో చేరారు.

జాతిని ఎవరైతే గుర్తించారో వారికే సంఘీయులు మద్దతివ్వాలి

రాజమహేంద్రవరం సిటీ, మే3 : బీసీలను ఎవ్వరైతే గుర్తించి రాజ్యాధికారం అందించేందుకు కృషి చేస్తారో వారికే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని బీసీ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, శెట్టిబలిజ సంఘం నాయకుడు వాసంశెట్టి గంగాధరరావులు అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పూలే, అంబేడ్కర్ భావజాలంతో బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేది ఎవ్వరో బీసీ వర్గాలకు తెలుసునన్నారు. ఈనెల 3న ఉభయగోదావరి జిల్లాల శెట్టిబలిజ సాధికార సమావేశాన్ని కొందరు నిర్వహించారని వారు ఎవరికి ఓట్లు వేయమని అడుగుతున్నారో ఎంతకు అమ్ముడుపోయారో స్పష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కడియాల శ్రీనివాస్, కడలి వెంకటేశ్వరరావు, గుత్తుల మురళీధర్, పెంకే సురేష్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

రాజమహేంద్రవరం కల్చరల్ మే 3: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ఆంగ్ల విభాగం వారి ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ప్రిన్స్‌పాల్ పి.రాఘవకుమారి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యు.ఎస్. నేషనల్ ఓషియానిక్ అండ్ స్పియరిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యయనం ప్రకారం దశాబ్దానికి సగటున ఉష్ణోగ్రత 0.17 డిగ్రీల సెల్సియస్ పెరుగుతోందని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కళాశాల ఆంగ్ల విభాగం వారు నిర్వహించిన బాటసారుల దాహార్తిని తీర్చే కార్యక్రమమని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా వెయ్యి మందికిపైగా మజ్జిగ పంపిణీ చేశారు. పీఎస్ఎస్ఎన్ దుర్గాప్రసాద్, కె.చిన్నిబాబు, జెఆర్‌ఠాగూర్, బి.జానకి, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

'ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండండి'

గోకవరం, మే3: ఎన్నికల వేళ ప్రతీ టీడీపీ కార్యకర్త చాలా అప్రమత్తంగా ఉండాలని టీడీపీ కాకినాడజిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. మండలంలోని మల్లవరం, తిరుమలాయపాలెం, గంగంపాలెం, కామరాజుపేట, కొత్తపల్లిలో ఆయా క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు ఆయన పలు సూచనలు చేశారు. అక్రమ మైనింగ్, నాసిరకం మద్యం, ఇసుక దందాలతో సంపాదించిన డబ్బుతో ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు వస్తున్నాడని, ఆనియంతను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

మోదీ వస్తున్నారు..

6న వేమగిరి హైవే వద్ద భారీ బహిరంగ సభ

కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాని రాక ● ట్రాఫిక్ మళ్లింపు


భారీ వేదిక నిర్మాణం

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 6న రాజమహేంద్రవరం రానున్నారు. ఆయనతోపాటు టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , జనసేన అధినేత, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ కూడా హాజరవుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాజమహేంద్రవరం ఎంపీ బరిలో ఉన్నారు. నర్సాపురం లోక్‌సభలో కూడా కూటమి తరపున బీజేపీ అభ్యర్థి వర్మ పోటీ చేస్తున్నారు. అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. వీరితో పాటు కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలకు పిలుపు ఇచ్చేందుకు ప్రధాన మోదీ వస్తున్నారు. తూర్పుగోదావరి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల పరిధిలో ఈ సభ విజయ శంఖారావం పేరిట ఇక్కడ జరగనుంది. గత మే నెలలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించిన వేమగిరిలో జాతీయ రహదారి పక్కన భారీ బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నారు. గోదావరి జిల్లాల నుంచి సుమారు 2 లక్షల మంది హాజరవుతున్నట్లు నేతలు చెబుతున్నారు.

కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ..

రాజమహేంద్రవరం అర్బన్, మే 3: ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 6వ తేదీన రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ జరుగుతుందని ప్రోగ్రాం ఇన్‌చార్జి కోడూరు లక్ష్మీనారాయణ, కో ఆర్డినేటర్ కాశీ విశ్వనాథరాజు వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ విజయ శంఖారావం పేరుతో ఆ రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు వేమగిరి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలంలో జరిగే బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, బొమ్ముల దత్తు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు చర్యలు

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ ఈ నెల 6న రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో బహిరంగ సభకు హాజరవుతున్న సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. 6న ఉదయం 6 గంటల నుంచే ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఎస్పీ జగదీశ్ తెలిపారు. గుండుగొలను, తాడేపల్లిగూడెం నుంచి వచ్చే వాహనాలు నల్లజర్ల-దేవరపల్లి-గామన్ బ్రిడ్జి-దివాన్‌చెరువు మీదుగా విశాఖ వెళ్లాలన్నారు. జొన్నాడ నుంచి మండపేట, రామచంద్రాపురం, కాకినాడ మీదుగా వాహనాలు కత్తిపూడిలో జాతీయ రహదారికి చేరుకోవాలని తెలిపారు. అలాగే కత్తిపూడి నుంచి వచ్చే వాహనాలు పిఠాపురం, కాకినాడ, రామచంద్రాపురం గుండా జొన్నాడ చేరుకొని విజయవాడ వైపు వెళ్లాలన్నారు. జిల్లా పరిసర ప్రాంతాల నుంచి వేమగిరి మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు ధవళేశ్వరం, ఐఎల్‌టీడీ జంక్షను, కోటిపల్లి బస్టాండ్.. కేశవరం, ద్వారపూడి, మండపేట, రామచంద్రాపురం మీదుగా కాకినాడ.. పెరవలి జంక్షన్, సమిశ్రగూడెం, విజ్జేశ్వరం, కొవ్వూరు, గామన్ బ్రిడ్జి.. రాజానగరం, ద్వారపూడి, మండపేట, ఆలమూరు, జొన్నాడ, రావులపాలెం.. దివాన్ చెరువు, గామన్‌బ్రిడ్జి, కొవ్వూరు, విజ్జేశ్వరం, పెరవలి, రావులపాలెం గుండా ప్రయాణించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ రాక సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపును అనుసరించి వాహనాలు ప్రయాణించాలని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

గోదావరిలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు మృతి



కొత్తపేట, మే 3: వేసవి తాపంతో గోదావరిలో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృత్యువాతపడ్డారు. కపిలేశ్వరపురం మండలం నారాయణ లంక గోదావరి పాయ వద్ద ఈ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కొత్తపేట మండలం వానపల్లి శివారు మాలకొండయ్య నగర్‌కు చెందిన కంఠంశెట్టి ప్రసన్నకుమార్ (25), యనమల సతీష్(23)తో పాటు మరో నలుగురు యువకులు కలిసి నారాయణలంక వద్ద గోదావరి స్నానానికి వెళ్లారు. కుమార్, సతీష్ గల్లంతు కాగా స్థానికులు గాలించి ఒడ్డుకు చేర్చారు. అప్పటికే వారు మృతిచెందారని స్థానికులు తెలిపారు. దీనిపై కొత్తపేట, కపిలేశ్వరపురం పోలీసులకు సమాచారం అందించినప్పటికీ సరిహద్దు సమస్య తలెత్తడంతో చర్యల్లో జాప్యం జరిగింది. దీంతో యువకుల మృతదేహాలను బంధువులు తీసుకెళ్లిపోయారు. ప్రసన్నకుమార్ టైల్స్ పనిచేస్తుంటాడు. సతీష్‌ది రాజోలు మండలం కేశనపల్లికి కాగా వానపల్లిలో అమ్మమ్మ ఇంటి వద్ద ఉండి ఇంజనీరింగ్ పూర్తి చేశాడు.

ప్రజలకు భరత్ రామ్ సుద్ద అబద్ధాలు చెబుతున్నాడు

● విలేకరుల సమావేశంలో ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మే3 : ఎంపీ భరత్ రామ్ రాజమహేంద్రవరం ప్రజలకు సుద్ద అబద్ధాలు చెబుతున్నాడని సిటీ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని ఎన్నికల పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భరత్ రామ్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో విద్యార్హత పత్రాలు అస్సలు సంబంధంలేకుండా ఉన్నాయన్నారు. 2017లో భరత్ స్వయంగా మీడియాతో మాట్లాడినప్పుడు అతను యూఎస్‌లో ఎంబీఏ చేశానని చెప్పాడని కానీ వాస్తవానికి అతను ఆంధ్రాయునివర్శిటీలో 2002లో బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ ఆప్లికేషన్స్ చదువుకున్నాడని అఫిడవిడ్‌లో పేర్కొన్నారని చెప్పారు. విద్యార్హతల విషయంలోనే సంబంధంలేకుండా ఉన్నాయన్నారు. ఎలక్షన్ కమిషన్‌కు చెప్పింది నిజమా, గతంలో చెప్పింది నిజమా స్పష్టం చేయాల్సిన బాధ్యత భరత్ పై వుందన్నారు. భరత్‌రామ్ రాజమహేంద్రవరానికి చేసిందేమీలేదన్నారు. ఈ సమావేశంలో జనసేన రాజమండ్రి ఇన్‌చార్జీ అనుశ్రీ సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీను, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాదా, కార్యదర్శి టిల్లుబాయ్, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచపల్లి ప్రసాద్, బీజేపీ నగర ఇంచార్జ్ యెనుముల రంగబాబు, బీసీ నాయకులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కూటమినిగెలిపిద్దాం... రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం

ఎటపాక, మే3 : ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, జిల్లా నాయ కులు నలజాల శ్రీకాంత్, కిలారి వెంకన్న అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు.

విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తా

రోడ్‌షోలో ఉమ్మడి కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ


సీతారాంపురంలో రోడ్‌షో నిర్వహిస్తున్న బత్తుల బలరామకృష్ణ


రాజానగరంలో బత్తులకు గుమ్మడికాయ దిష్టి తీస్తున్న మహిళలు


మిర్తిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

కోరుకొండ, మే 3: రాజానగరం నియోజకవర్గాన్ని విద్యా రాజానగరంగా తీర్చిదిద్దుతామని, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాజానగరం మండలంలోని 16 గ్రామాల్లో చైతన్యరథంపై ప్రచారం నిర్వహించారు. నందరాడ నుంచి ప్రారంభమైన ఈ ప్రచార రథం నరేంద్రపురం, కల్వచర్ల, సీతారాంపురం, తూర్పుగోనగూడెం, రామస్వామిపేట, పల్లకడియం, ముక్కినాడ పాకల, ముక్కి నాడ, మల్లంపూడి, తోకాడ, పరిజెల్లిపేట, కానవరం, చక్రద్వారబద్ధం, సూర్యారావుపేట, రాజానగరం వరకు సాగింది. ఈ ప్రచార రథయాత్రలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు బలరామకృష్ణకు గుమ్మడికాయతో దిష్టితీసి ఆశీర్వదించారు.

● తూర్పుగోనగూడెంలో పలువురు జనసేనలో చేరిక

బత్తుల బలరామకృష్ణ రోడ్‌షో సందర్భంగా శుక్రవారం రాజానగరం మండలం తూర్పుగోనగూడెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, మాజీ సేవాదళ్ కార్యదర్శి అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాగారపు సురేష్, గండి విజయ్‌కుమార్, జలగల బుల్లిదొర, మరో 20 మంది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేనలో చేరారు.

● మిర్తిపాడులో బత్తుల వెంకటలక్ష్మి ఇంటింటా ప్రచారం

రానున్న ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలంలో మిర్తిపాడు గ్రామంలో నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ టీడీపీ, జనసేన, ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలు బలపర్చిన బత్తుల బలరామకృష్ణకు గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, వీర మహిళలు పాల్గొన్నారు.

● దోసకాయలపల్లిలో కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కుమార్తె బత్తుల వందనాంబిక, బత్తుల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దారా యశోదమ్మ, దారా రాంబాబు, మార్ని రాము, మార్నివీరాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో కలిసికూటమి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు.

● తోట పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు జనసేనలో చేరిక

కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, అల్లుడు తోట పవన్‌కుమార్ సమక్షంలో పలువురు జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ పవన్‌కుమార్ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీతానగరం మండలం వైసీపీకి చెందిన కాజా బుల్లిబ్బాయి,కాజా వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఆశ యాలు, సిద్ధాంతాలు నచ్చితోట పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.


తూర్పుగోనగూడెంలో జనసేనలోకి చేరినవారికి పార్టీ కండువాలు కప్పుతున్న తోట పవన్‌కుమార్

రైల్వే మహిళా కార్మికులకు..వేతనాల జమకు చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): రైల్వే మహిళా పారిశుధ్య కార్మికులకు వేతనాలు జమచేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. రైల్వే స్టేషనులో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు 5నెలల నుంచీ వేతనాలు రాకపోవడంపై గురు, శుక్రవారాలు 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. దీంతో రైల్వే అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పాత కాంట్రాక్టరు ఇవ్వాల్సిన రెం డునెలల వేతనాలను శనివారం సాయంత్రానికి అందజేసేలా చర్యలు తీసుకున్నారు. ఇక్కడి రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ విజయవాడలోని ఉన్నతాధికారులతో ఫోనులో మాట్లాడారు. కొత్త కాంట్రాక్టరు అయిన ఎస్ఆర్ ఎంటర్ ప్రైజెస్ యజమాని కుమార్ శుక్రవారం రాజమండ్రి వచ్చారు. కార్మికులతో మాట్లాడి సోమ వారం సాయంత్రానికి ఫిబ్రవరి, మార్చి జీతాలు ఇస్తా మని హామీ పత్రం రాసిచ్చారు. దీంతో కార్మికులు విధులకు హాజరయ్యారు. 'ఆంధ్రజ్యోతి' తమ సమస్యను వెలుగులోకి తీసుకురావడంతో జీతాలు వచ్చే ఏర్పాటు జరిగిందంటూ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

6న ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు

రాజానగరం, మే 3 : ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు ఆర్వో ఎ.చైత్రవర్షిణి శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పీవో/ఏపీవోలు 460 మంది, ఓపీవోలు 904 మందిని నియమించామన్నారు. ఈ నెల 6న పీవో, ఓపీవోలకు, 8న ఓపీవోలకు పాలచర్లలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ కల్పించడం జరుగుతుందని, విధిగా హాజరుకావాలని ఆర్వో చెప్పారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు


రంభ థియేటర్ సెంటర్‌లోని ఓ హోటల్లో దోశలు వేస్తున్న గిడుగు

రాజమహేంద్రవరం సిటీ, మే 3: కాంగ్రెస్ పార్టీని గెలపిస్తే రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం సాధ్యమౌతుందని రాజమహేంద్రవరం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజమహేంద్రవరం రంభ థియేటర్ విజిటబుల్ మార్కెట్‌లో రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ కూరగాయలు అమ్మే రైతులను, వ్యాపారస్థులను కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెం టీల మెనిఫెస్టో కరపత్రాలను వారికి అందించారు. అనంతరం రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళా రి వ్యవస్థ లేదని, రైతులకు గిట్టుబాటు ధర వచ్చేదన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కోల్డ్ స్టోరేజీ తెస్తామన్నారు. అనంతరం ఆ సెంటర్‌లో ఓ హోటల్‌కి వెళ్లిన గిడుగు, వెంకట్ వారితో మాట్లాడారు. దోశలు వేస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. శుక్రవారం సందర్భంగా మసీదుకు వెళ్లారు. అక్కడ నమాజ్ చేసి బయటకు వచ్చి ముస్లింలను కలిసారు. మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడివుందన్నారు. ఎంపీగా తనకు, సిటీ ఎమ్మెల్యేగా వెంకట్‌లకు హస్తంగుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో కె.శ్రీనివాస్, కె.రవి, కొత్తూరి శ్రీనివాస్, బెజవాడ రంగా, చింతాడ వెంకటేశ్వరరావు, లీలావతి, షాహింషా, యిజ్జరౌతు విజయలక్ష్మి, తారకేష్, శెట్టి ప్రతాప్, నాగార్జున పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌లో నూరుశాతం ఓట్లు కూటమికే

● మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

రాజమహేంద్రవరం సిటీ మే 3: రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో ఈనెల 2న జరిగిన హోమ్ ఓటింగ్‌లో 199 మంది వృద్ధులు దివ్యాంగులు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, అయితే జగన్ ప్రభుత్వ పాలనలో విసుగు చెందివున్నారు కాబట్టి నూరు శాతం ఓట్లు కూటమికే వస్తాయని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. టీడీపీ ఎన్నికల కార్యాలయంవద్ద ఆయన మాట్లాడారు. ఉమ్మడి మేనిఫెస్టోలో అంశాలు అన్నివర్గాల ప్రజలకు మంచి భవిష్యత్తును ఇస్తాయన్నారు. ఈనెల 8న జరిగే రెండో దఫా హోమ్ ఓటింగ్‌లోను, పోస్టల్ ఓటింగ్‌లోను, 13న జరిగే పోలింగ్‌లోను టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అత్యధికంగా ఓట్లు పడతాయన్నారు. పింఛన్ల విషయంలో వైసీపీ దిగజారుడు రాజకీయలు చేసిందన్నారు. ఇకనైనా ప్రజోపయోగమైన కార్యక్రమాలు చేయాలని సూచించారు.

గోరంట్ల ప్రచారంపై కుట్ర

●నేరుగా ఎదుర్కోలేక దుస్సాహసం ● ప్రచారాన్ని అడ్డగించే యత్నం

రాజమహేంద్రవరం సిటీ/రూరల్ మే 3: రాజమహేంద్రవరంరూరల్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి, సీనియర్ నేత గో రంట్ల బుచ్చయ్యచౌదరి ప్రచారంలో ఓటర్ల ను ఆకర్షిస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులు రూరల్ ఎమ్మెల్యే గోరంట్లను టార్గెట్ చేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రా జమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని నగరంలో 27వ డివిజన్‌లో గో రంట్ల బుచ్చయ్యచౌదరి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. దీనిని తట్టులేక ఎలాగైన ప్ర చారాన్ని అడ్డుకోవాలని వైసీపీ నాయకుల ప్రోద్బలంతో ఒక మహిళ ముందుగానే అక్కడ ఉండి గోరంట్ల ప్రచారంలో ఆయన్ను అడ్డుకుని డివిజన్‌లోకి ఇప్పుడు వచ్చారా? అని నిలదీసింది. ఆమెకు గోరంట్ల సమాధానం చెబుతున్న క్రమంలో సదరు మహిళ కావాలనే తనను చెప్పుతో కొడతానంటావా అంటూ నానా దుర్భాషలు ఆడిందని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సంఘటన జరిగిన సమయంలో రికార్డు అయిన వీడియోలు పరిశీలనచేస్తే గోరంట్ల ఎక్కడా ఆమె ను దూషించినట్లు లేదు. ఆ డివిజన్‌లో అక్కడున్న కొందరు మహిళలను పెట్టి ఉద్దేశపూర్వకంగానే గొడవకు ఆమెను దింపినట్లు టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి విజయం తథ్యమని గ్రహించిన వైపీపీ నాయకులు కావాలనే కుట్ర చేసి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు మండిపడుతున్నారు. అనంతరం తెలుగు మహిళలు, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆ మహిళపై ఫిర్యాదు చేశారు. ఆ మహిళతో కూడా పోలీస్‌స్టేషన్‌లో గోరంట్లపై వైసీపీ నాయకులు ఫిర్యాదు చేయించినట్లు తెలిసింది. ఈ సంఘటనతో 27వ డివిజన్‌లో పోలీసులు భారీగా మోహరించారు.


బలభద్రపురంలో మహిళలతో మాట్లాడుతున్న ఎన్డీయే కూటమి అభ్యర్థి నల్లమిల్లి, మాజీ జడ్పీటీసీ పడాల రాము


బలభద్రపురంలో బీజేపీలోకి వస్తున్న ఎంపీటీసీ 3 సభ్యుడు చిన్నం వీర్రాఘవరెడ్డికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న నల్లమిల్లి


మహేంద్రవాడలో నల్లమిల్లి తనయుడు మనోజ్‌రెడ్డి ప్రచారం

రాక్షస రాజ్యాన్ని అంతమొందించేందుకు ప్రజలు సంసిద్ధం

● ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, మే 3 : రాష్ట్రంలో రాక్షస రాజ్యాన్ని అంతమొం దించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి ప్రజలు నుంచి మంచి స్పందన ఉందని అనపర్తి నియోజకవర్గ ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో రాష్ట్ర సర్పంచ్‌ల సమాఖ్య గౌరవాధ్యక్షుడు పడాల రాముతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నల్లమిల్లికి హారతులు పడుతూ స్వాగతం పలికారు.

బీజేపీలో చేరిన వైసీపీ ఎంపీటీసీ

బిక్కవోలు మండలం బలభద్రపురంలో వైసీపీకి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఎంపీటీసీ 3వ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు చిన్నం వీర్రాఘవరెడ్డి తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. వీరికి ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎన్డీయే కూటమికి ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షు డు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమికి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉత్త రాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ముమ్మిడివరపు చినసుబ్బా రావు తెలిపారు. బలభద్రపురం గ్రామంలో ఎన్డీయే కూట మి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లిని కలిసిన ఎమ్మార్పీఎస్ బృందం మద్దతు ప్రకటించింది. నియోజకవర్గంలో మాదిగలంతా కూటమి అభ్యర్థుల నల్లమిల్లి, పురందేశ్వరి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనపర్తి బార్ అసోసియేషన్ మద్దతు కోరిన నల్లమిల్లి

సమాజంలో విజ్ఞులైన న్యాయవాదులు రాష్ట్రంలో జరుగు బబతున్న పరిస్థితులను అర్థం చేసుకుని వచ్చే ఎన్నికలలో ఎన్డీయే కూటమి విజయానికి కృషిచేయాలని కోరారు. శుక్రవారం అనపర్తి బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశమైన నల్లమిల్లి వారితో పలు అంశాలపై చర్చించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామన్నారు. కెనాల్ రోడ్డు నిర్మాణం, ఇరిగేషన్ కాలువల ఆధునీకరణ, అనపర్తిలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మహేంద్రవాడలో ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి తనయుడు మనోజ్‌రెడ్డి, రంగాపురంలో నల్లమిల్లి సతీమణి మహాలక్ష్మి, కుమార్తె డాక్టర్ సనాతని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.


అనపర్తి బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో మాట్లాడుతున్న ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి

● రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయానికి కాపులు కలసికట్టుగా పనిచేయాలని కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు పిలుపునిచ్చారు. ఆయన అనపర్తిలో విలేకరులతో మాట్లాడారు.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఏజెన్సీ సమాచారం

మన్యంలో మోహరించిన ప్రత్యేక పోలీసు బలగాలు

రంపచోడవరం, మే3: మన్యంలో ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రత్యేక బలగాలు మోహరించాయి. ముఖ్యంగా అల్లూరిజిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం, దీని సరిహద్దుగా ఒక ప్రక్క ఛత్తీస్‌గఢ్, మరో ప్రక్క ఒరిస్సా మావోయిస్టు ప్రాంతాలు ఉండటంతో ఎన్నికలవేళ ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్తగా మావోయిస్టు ప్రభావిత జిల్లాలకు కేంద్ర ప్రత్యేక బలగాలను పంపించారు. ఆయా ప్రాంతాలలో సాధారణ పోలీసులకు అదనంగా బందోబస్తుకోసం ఈ ప్రత్యేక బలగాలను వినియోగిస్తున్నారు. ఆయా సమస్యాత్మక ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలతోపాటు పోలింగ్ కేంద్రాలకు చేరుకునే మార్గాలన్నీ కూడా పోలీసు పహారాను పెంచుతున్నారు. రంపచోడవరం నియోజకవర్గం 11 మండలాలలోని 399 పోలింగ్ కేంద్రాలకు జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే బందోబస్తు ప్రణాళికను సిద్ధంచేసింది. రంపచోడవరం, చింతూరు పోలీసు సబ్ డివిజన్ల పోలీసు ఉన్నతాధికారులకు సూచనలు చేశారు. శుక్రవారం రంపచోడవరంలో ఈకవాతు నిర్వహించారు.

చింతూరు: చింతూరు మన్యంలో పోలీసులు శుక్రవారం కవాతు చేశారు. కార్యక్రమంలో పీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకర్, సీఐ గజేంద్రకుమార్, ఎస్ఐ శ్రీనివాసరావు కేంద్ర బలగాలు ఈ కవాతులో పాల్గొన్నారు.

ఏడో తేదీలోగా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

రంపచోడవరం, మే 3: రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఇతర విధులు కేటాయించబడిన వారు తమ ఓటు హక్కును పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఫారం-12, అత్యవసరశాఖ ఉద్యోగులు పోస్టల్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫారం-12డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(బాలికలు)లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్/పోస్టల్ ఓటర్ సెంటర్(పీవీసీ)లో ఈ నెల 7వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు నియమించిన పీవోలు, ఏపీవోలు వారికి కేటాయించిన ట్రైనింగ్ రోజు మినహా మిగిలిన రోజుల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించాలని తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమమే కూటమి లక్ష్యం

మోతుగూడెం, మే 3: చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో ఉన్న పొల్లూరులో అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ముందుకు సాగుతుందని ఇందుకు నిదర్శనం ఎన్నికల మేనిఫెస్టో అని మోతుగూడెం టీడీపీ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పొల్లూరు గ్రామంలో టీడీపీ పార్టీసీనియర్ నాయకులు పాసి రమణ,ఓలయ్య కలసిఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యువత పాల్గొన్నారు

ఆరు కిలోల గంజాయి పట్టివేత

మోతుగూడెం, మే3: ఎఫ్ఎస్టీ ఇన్‌చార్జ్ ఐ.మణికంఠకు వచ్చిన సమాచారం మేరకు వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ పరిధిలోని రెడ్డినగర్ గ్రామశివారులో సీలేరు-డొంకరాయి ప్రధాన రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం వాహనాలు తనిఖీ చేస్తుండగా పల్సర్ బైక్‌పై ఇద్దరు వ్యక్తులు 6కేజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నారు. జగ్గయ్యపేట, వత్సవాయి ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు కొచర్ల గోపి ,మేడా నరేంద్రలను ఎఫెస్టీ టీం అదుపులోకి తీసుకుని మధ్యవర్తుల సమక్షంలో డొంకరాయి ఎస్ఐ శివకుమార్‌కు అప్పగించారు. ఎస్ఐ ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఏజెన్సీలో వర్షం.. గాలి బీభత్సం

● పలు చోట్ల విరిగి పడిన విద్యుత్ స్తంభాలు, చెట్లు ● పశువు మృతి



ఎటపాక,మే 3: ఏజెన్సీలోని ఎటపాక మండలం, పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షంకూడిన గాలిదుమారం బీభత్సం సృష్టించింది. గాలిదుమారం దాటికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, వృక్షాలు విరిగిపడ్డాయి. చెన్నంపేట గ్రామంలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఎటపాక పాలిటెక్నిక్ రోడ్‌లో బొజ్జిగుప్ప ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడింది. గుండాలకాలనీ-ఎర్రమధ్యలో విద్యుత్ స్తంభం విరిగిపడింది. గొమ్ముకొత్తగూడెంలో తాటిచెట్టు విరిగి, విద్యుత్ స్తంభంపై పడడంతో విద్యుత్‌వైర్లు తగిలి సున్నం జోగయ్య ఆవుమృతి చెందింది. పలువురు ప్రమాదం నుంచి బయటపడ్డారు.

'కొత్త బోరు వేయకుంటే నిరవధిక దీక్ష'


దేవీపట్నం, మే3: మండలంలో వి.రామన్నపాలెం పంచాయతీకి చెందిన లక్ష్మీపురం, గుంపెనపల్లి రెండు గ్రామాల్లో నీటిఎద్దడి నెలకొందని రిగ్ పంపించి కొత్త బోరు వేయకుంటే ఐటీడీఏ ఎదుట నిరాహార దీక్ష చేస్తామని ఆదివాసీ గిరిజన సాంస్కృతిక సంక్షేమ సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోసు లచ్చన్నదొర, కొండ్ల కొండారెడ్డి హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో నీటి కోసం కట్టిన ట్యాంకులు నిర్మించిన ఆరు నెలలకే మరమ్మతులకుగురై సరఫరా నిలిచిపోయిందన్నారు. చేతి బోర్లు కూడా పనిచేయక గ్రామస్తులు నీటి కోసం నానా పాట్లు పడుతున్నారన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వెంటనే స్పందించి తమ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పిరికి ద్రోహుల చరిత్ర చెత్తబుట్టలోనే

● విప్లవం ముందుకు సాగుతూనే ఉంటుంది
● సౌత్ బస్తర్ డివిజను కమిటీ కార్యదర్శి గంగా ● లేఖ విడుదల

చింతూరు, మే 3: రాజు (మువిలేష్ ముహర్మి) లొంగిపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) సౌత్ బస్తర్ డివిజను కమిటీ కార్యదర్శి గంగా పేర్కొన్నారు. ఆయన పేరిట శుక్రవారం ఒక లేఖ విడుదల చేశారు. లేఖలో ఆయన లొంగిపోయిన మావోయిస్టుల తీరుని, పోలీసులు చెబుతున్న లెక్కలను తప్పుపట్టారు. రాజు అతడి భార్య కమల ఏప్రిల్ మూడున అల్లూరి జిల్లా ఎటపాక పోలీసుల ఎదుట లొంగిపోయింది. మావోయిస్టు పోరులో గత 17 ఏళ్లుగా అంచెలంచెలుగా ఎదిగి చివరకు డివిజను కమిటీ సభ్యుడిగా, కిష్టారం ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తూ లొంగిపోవడాన్ని గంగా తప్పు పట్టారు. రాజు కొంతకాలంగా మావోయిస్టు పోరులో శత్రు భయంతో కొనసాగడం గమనించామన్నారు. అదేదశలో రాజకీయ ఒడిదుడుకులు, సంస్థాగత బలహీనతలను సైతం రాజు ఎదుర్కొన్నాడు. రాజు దంపతులతో పాటు బర్సే మాసా, మడకం సుక్కి, వెట్టి భీమా, దూడి సోనీలు కూడా ఇదే కోవకు చెందిన వారని గంగా ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలోని 90 రోజుల కాల పరిధిలో 250మంది మావోయిస్టులు లొంగిపోయారని బూటకపు లెక్కలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనను సౌత్‌బస్తర్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని గంగా పేర్కొన్నారు. సాధారణ ప్రజలను ఇళ్ల నుంచి పోలీసుస్టేషన్లకు బెదిరించి తీసుకెళ్లి లొంగిపోయిన మావోయిస్టులుగా పోలీసులు చిత్రీకరించారన్నారు. అదే దశలో బూటకపు ఎన్‌కౌంటర్లలో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. ఇక సాధారణ ప్రజలను అరెస్టుచేసి జైళ్లల్లో మగ్గేలా చేస్తున్నారని పోలీసులపై ఆయన తీవ్ర విమర్శ చేశారు. రాజు చేసిన ద్రోహం విప్లవాన్ని ఎప్పటికీ ఆపలేదన్నారు. ద్రోహులు ఇస్తున్న సమాచారంతో విప్లవం ఆగదన్నారు. ఎప్పటికైనా అంతిమ విజయం ప్రజలదే నని ఆ లేఖలో గంగా పేర్కొన్నారు.

పింఛను కోసం వృద్ధుడి అవస్థలు



వై.రామవరం, మే3: నడవలేని వాళ్లు, దివ్యాంగులకు ఇంటివద్దకే పింఛన్లు ఇస్తున్నట్లు చెబుతున్న అధికారుల మాటలు కొన్నిచోట్ల కానరావడంలేదు. ఈఫోటోలో ఉన్న ఓ గిరిజన వృద్ధుడు వయస్సు 78 ఏళ్ల కాలు, చేయి పని చేయకపోవడంతో నడవలేని స్థితిలో ఉన్నారు. అల్లూరి జిల్లా వై.రామవరం మండల కేంద్రానికి ఎనిమిది కిలోమీటర్ల దూరాన ఉన్న వానమామిడిగొందికి చెందిన రోలుపల్లి వెంకటరావు అనే వృద్ధుడిని పింఛన్లు తీసుకునేందుకు వై.రామవరంలోని స్టేట్‌బ్యాంక్‌కు కుటుంబీకులు తీసుకొచ్చారు. నడవలేని అతనికి బ్యాంకు అధికారులు బయటకు వచ్చి పింఛన్ ఇచ్చారు. పింఛన్‌సొమ్ములు ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో వేయడంతో ఈ నడవలేని వృద్ధుడికి ఈపరిస్థితి ఏర్పడింది.

పాఠశాలలు తెరిచే నాటికి విద్యాకానుక కిట్లు అందిస్తాం: డీఈవో

బిక్కవోలు, మే 3: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ విద్యాకానుక కిట్లు అందజేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం ఆయన బిక్కవోలు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యాకానుక స్టోరేజి పాయింట్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్‌పీలు, పార్ట్‌టైమ్ ఉద్యో గులు, ఎంఆర్‌సీ సిబ్బంది కలసి కట్టుగా పనిచేసి విద్యాకానుకలు ప్రతి విద్యార్థికి సకాలంలో అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల అక్కౌంటెంట్ సతీష్, సీఆర్‌పీలు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్


ప్రచారంలో వృద్ధులకు భరోసా ఇస్తున్న శ్రీనివాస్


వైసీపీ నాయకుడిని టీడీపీలోకి పార్టీ కండువాతో ఆహ్వానిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్

కూటమిని ఆదరించండి-గెలిపించండి

● ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మే3 : అన్నతమ్ములకు, అక్కాచెల్లెలకు, తల్లులకు, అవ్వలకు, తాతలకు నేను చెప్పేది ఒక్కటే. జగన్ పరిపాలనతో వెనకబడిపోయి అప్పుల్లో కూరుకుపోయి ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకునే అరుదైన అవకాశం ఈ ఎన్నికల ద్వారా మనకు వచ్చిందని దానిని వినియోగించుకుని కూటమిని అధికారంలోకి తీసుకురావాలని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం స్థానిక 10వ డివిజన్ హనుమాన్‌నగర్‌లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, నాయకులు వాసిరెడ్డిబాబిల ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ఆదిరెడ్డి శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి మేనిఫెస్టో, లోకల్ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందించారు. త్వరలో జరిగే ఎన్నికల పోలింగ్‌లో ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తుపై తనకు , ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తులపై ఓట్లువేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు రాజధానులు పేరుతో రాష్ట్రానికి అరాచక పాలన అందించిన ఘనత జగన్‌దేనని అన్నారు. 12లక్షల కోట్లు అప్పుచేశారని, జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ మోసం చేశారని ధ్వజమెత్తారు. కూటమిని అధికారంలోకి తీసుకువస్తే తమ నాయకుడు చంద్రబాబు తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైల్‌లోనే పెడతారన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అందిస్తారని, ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దుపై రెండోవ సంతకం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పంచకట్ల శివ, ఎలక్ట్రికల్ సత్యనారాయణ, మహ్మద్ ఖాన్‌బాయ్, వాసంశెట్టి బుజ్జి, కె.అప్పారావు, రాజేష్, సుబ్రహ్మణ్యం, బాపూజీ, జయరామ్, శివ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

●వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

టీడీపీ ఎన్నికల కార్యాలయంలో వద్ద శుక్రవారం వైసీపీ నాయకులు కె.పవన్ నాయకుడుతో పాటు అతని అనుచరులు డీకే శివకుమార్, అజయ్, పవర్, బుచ్చయ్య, పోసిబాబు, లియో, సతీష్ ,సాయి, పవన్ తదితరులు టీడీపీలోకి చేరారు. ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన నగర ఇంచార్జీ అనుశ్రీ సత్యనారాయణలు వారికి పార్టీ కండువాలతో టీడీపీలోకి ఆహ్వానించారు. ఎంపీ భరత్‌రామ్ అనుచరుడుగా ఉన్న పవన్‌నాయుడు ఆ పార్టీ విధానాలు నచ్చక ప్రజలకు మేలు చేసే ఉమ్మడి మేనిఫెస్టో నచ్చి టీడీపీలోకి చేరారని ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణి, జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీను, బీజేపీ నగర ఇంచార్జీ యెనుముల రంగబాబులు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు రాచపల్లి ప్రసాద్, బీసీ నాయకులు సూరంపూడి శ్రీహరి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు చాపల చిన్నరాజు జనసేన నాయకులు వైవీడి ప్రసాద్, బాషా లిమ్రా పాల్గొన్నారు.


వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన కార్యకర్తలతో ఆదిరెడ్డి శ్రీనివాస్,అనుశ్రీ సత్యనారాయణ

200 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

రాజమహేంద్రవరం 13వ డివిజన్‌కు చెందిన 200 మంది వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీ విధానాలు నచ్చక రాజీనామా చేసి టీడీపీలో చేరారు. శుక్రవారం సాయ ంత్రం జరిగిన చేరిక కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన నగర ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణలు పార్టీకండువాలతో పార్టీలోకి ఆహ్వా నించారు. టీడీపీ నాయకులు కప్పల వెలుగు కుమారి, నగరబోయిన రామకృష్ణబొర్రా చిన్ని, పసుపులేటి కృష్ణ చైతన్య ప్రసాద్, వాసు, గుడే రఘునరేష్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి

బిక్కవోలు, మే3: పందలపాకలో గ్రామానికి చెందిన పెరుమాళ్ల సురేష్ (36) అనే వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందాడు. బిక్కవోలు ఎస్ఐ పి.బుజ్జిబాబు తెలిపిన వివరాల ప్రకారం సురేష్ గత నాలుగు నెలలుగా భార్యతో గొడవపడి దూరంగా వుంటున్నాడని, గురువారం రాత్రి భార్య అద్దెకు వుంటున్న ఇంటి వద్ద ఖాళీ స్థలంలో వున్న చెట్టుకు ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకుని చనిపోయాడన్నారు. దీనిపై అనుమాన్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

సీతానగరం, మే3: సీతానగరం మండలం కాటవరం గ్రామానికి చెందిన కాట్రగడ్డ చిరంజీవిరావు 58 ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందాడు. శుక్రవారం తెల్లవారు జామున5.30కు కాటవరం నుంచి మునికూడలి వైపుకు వాకింగ్ చేస్తున్న చిరంజీవిరావును ఇసుకర్యాంపు దగ్గరలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్న మృతుడు రంజీవిరావు ఉదయం నడుచుకుంటూ వెళుతూ కొంత అలసట తీర్చుకోవడానికి డివైడర్‌పై కూర్చుని మళ్లీనడవడానికి లేవగా ఆర్టీసీ బస్ ఢీకొంది తీవ్రగాయాలతో చిరంజీవిరావు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య అమెరికాలో ఉంటున్న కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ టి.రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

అక్రమ మద్యంపై నిఘా ముమ్మరం చేయండి

● సెబ్ డిప్యూటీ కమిషనర్ శంకరయ్య

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యంపై నిఘా ముమ్మరం చేయాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య ఆదేశించారు. శుక్రవారం ఆయన సెబ్ నార్త్ స్టేషన్‌ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అక్రమ మద్యం, నాటుసారాపై విస్తృతంగా సోదాలు కొనసాగించాలన్నారు. క్వాలిటీ, క్వాంటిటీ కేసులపై దృష్టిసారించాలన్నారు. ఎన్నికల్లో పంపిణీ చేయడానికి మద్యాన్ని పాడుబడిన భవనాలు, రైస్‌మిల్లులు, ఇటుక బట్టీలు, గడ్డివాముల్లో నిల్వ చేస్తున్నారనే సమాచారం ఉందని.. ఆ దిశగా నిరంతరం సోదాలు చేసి కఠినచర్యలు తీసుకోవాలని అయన ఆదేశించారు. అక్రమ మద్యం, నాటుసారా కట్టడికి జిల్లాలో తీసుకుంటున్న చర్యలను ఆయనకు డీఎస్‌ఈవో పిట్టా సోమశేఖర్ వివరించారు. కార్యక్రమంలో సెబ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జయ మౌనిక, నార్త్, సౌత్ ఇన్స్‌పెక్టర్లు డా.ఎన్.నిక్సన్, ఎంఎస్ఎన్ శాస్త్రి, డీటీఎఫ్ ఇన్స్‌పెక్టర్ టి.గోపాలకృష్ణ పాల్గొన్నారు.


అటవీ సంరక్షణ వ్యూహాలపై అవగాహన పెంపొందించుకోవాలి

● రాష్ట్ర అటవీ శిక్షణ అకాడమీ డైరెక్టర్ కృష్ణప్రియ

దివాన్‌చెరువు, మే3: అధ్యయనయాత్రలో పాల్గొనే ప్రతీ బీట్ అధికారి ప్రత్యేకమైన శ్రద్ధతో అటవీ సంరక్షణ వ్యూహాలు, వన్యప్రాణుల నిర్వహణపై మంచి అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర అటవీ శిక్షణ అకాడమీ డైరెక్టర్ జి.కృష్ణప్రియ అన్నారు. దివాన్‌చెరువులోని శిక్షణా అకాడమీలో ఫారెస్టు బీట్ అధికారుల ట్రైనీల బృందం ఐదురోజులు అధ్యయనయాత్ర శుక్రవారం ఉదయం అటవీ అకాడమీ నుంచి బయలు దేరింది. ఈ యాత్ర మారేడుమిల్లి, చింతూరు, పాడేరు, అరకు, విశాఖపట్నం, పరిసర ప్రాంతాలను బీట్ అధికారుల సందర్శనార్థం ఒక ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఇటువంటి అధ్యయనయాత్ర వేర్వేరు ప్రాంతాల నుంచి శిక్షణ పొందుతున్న బీట్ అధికారులకు అటవీ సంరక్షణ విధానాలపై ఒక చక్కటి అనుభవాన్ని ఏర్పరుస్తుందన్నారు. ఈ యాత్ర సజావుగా జరిగేలా అకాడమీ నుంచి సీనియర్ ఫ్యాకల్టీ శ్రీనివాసరావు, వ్యాయామ శిక్షణా బోధకుడు ఆదాంరాజు, బృందం వెంట ఉన్నారని తెలిపారు.

ట్రైనీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌లకు టేకు చెట్లపై అధ్యయనం

మోతుగూడెం, మే 3: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ నుంచి డీఎఫ్‌వో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 30 మంది ట్రైనీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌లు లక్కవరం రేంజ్ పరిధిలో ఉన్న దబ్బగూడెం సెక్షన్‌లో ఉన్న వందేళ్ల నాటి టేకు చెట్లు అధ్యయనం కోసం వచ్చారు. వీరికి స్థానిక రేంజ్ ఆఫీసర్ జీవీ నానాజీ ఆధ్వర్యంలో దబ్బగూడెం సెక్షన్ ఆఫీసర్ అడపా మోహన్ సూర్యకిరణ్ స్వాగతం పలికారు. పొల్లూరు జలపాతంను సందర్శించి చుట్టుప్రక్కల ఉన్న చెట్లను చూసి భారీ వృక్షాల జీవితకాలాన్ని అంచనా వేశారు. చెట్ల పెంపకంలో పాటించాల్సిన మెలకువలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు సీలేరు వెళ్లారు.



ఎన్నికల మందు వైసీపీ నాయకులు చెబుతున్న మాట ఒక్కటే.. మీకు ఎవరు మంచి చేశారో వారికే ఓటేయాలని.. మంచి చేయడం ఏమిటి.. ఒక సీఎంగా ప్రజల బాగోగులు చూసుకోవడం ఆయన విధి.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమూ ఆయన బాధ్యతే.. ఏ సీఎం వచ్చినా అదే చేస్తారు.. జగన్ పాలనకు ముందు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదా.. ఆరోగ్యశ్రీ లేదా పింఛన్లు లేవా.. పంట నష్టపరిహారాలు లేవా అన్నీ ఉన్నాయి..నాటి పథకాల పేర్లు మార్చి నేడు ప్రచార ఆర్భాటానికి ఆయనే చేసినట్టు చెప్పుకుంటున్నారు.. మన మాట తప్పని.. మడమ తిప్పని సీఎంగారు.. ఆ పథకాలైనా సక్రమంగా అమలు చేశారా అంటే అదీ లేదు.. ఈ ఏడాది ఎన్నికల ముందు చేస్తూ సుమారు ఐదు పథకాలకు బటన్ నొక్కేశారు కానీ.. నేటికీ రూపాయి పడలేదు.. దీంతో గత రెండు నెలలుగా లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.. ఈ రోజుకీ బ్యాంకుల ముందు క్యూకడుతూనే ఉన్నారు పాపం జనం..

ఇస్తానంటారు.. ఇవ్వరంతే!



నేను ఐదు ఎకరాలు కౌలు తీసుకుని సాగు చేశా. గత సార్వాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పంట పూర్తిగా నష్టపోయా. అదే సీజన్‌లో పరిహారం అందుతుందని భావించా. మార్చిలో సీఎం బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. డబ్బులు మాత్రం మా ఖాతాల్లో పడలేదు. - దువ్వా తాతాజీ, కౌలురైతు, గొల్లప్రోలు



ఒక్క రూపాయీ జమ కాలేదు!

- బటన్ నొక్కారు.. సొమ్ములు పడలేదు
- ఖాతాల్లో డబ్బులు వేశామంటూ ఆర్భాటం
- ప్రతి సభలోనూ జగన్ ప్రగల్భాలు
- నెలలు గడుస్తున్నా ఎదురుచూపులే
- బ్యాంకులు చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణ

పిఠాపురం, మే 3: బటన్ నొక్కితే సొమ్ములు నేరుగా మీ ఖాతాల్లోకి పడిపోతున్నాయి.. ఇది జగన్ మాట. నమ్మొద్దు.. అంతా మోసం గురూ ఒక్క రూపాయి పడలేదు.. ఇది లబ్ధిదారుల మాట.. సీఎం హోదాలో జగన్ ఎక్కడికి వెళ్లి సభ పెట్టినా, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జరిగిన సిద్ధం సభలు, ప్రస్తుతం జరుగుతున్న ప్రచార సభల్లో చెప్పే మాట ఒక్కటే ..దేశంలో ఎక్కడా లేని విధంగా కోట్లాది రూపాయలను బటన్ నొక్కి నేరుగా మీ ఖాతాల్లో వేస్తున్నాం అని.. వాస్తవంలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రోజులు గడిచిపోయాయి. నెలలు దాటుతున్నాయి. ఈ ఏడాది బటన్ నొక్కినా నిధులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు చేరలేదు. ఈ ఏడాది జనవరి 1 నుంచి మార్చి 18న ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకూ తొమ్మిది పథకాలకు జగన్ బటన్‌లు నొక్కారు. ఇందులో ఐదు పథకాలకు సంబంధించి నేటి వరకూ ఒక్క రూపాయి లబ్ధిదారుల ఖాతాలకు జమ కాలేదు. ఆసరా నిధులు 50 శాతం మందికి మాత్రమే పడ్డాయి. సీఎం బటన్ నొక్కి మీ ఖాతాలకు సొమ్ములు వేశామని చెప్పడంతో గత రెండు నెలలుగా లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. అసలు సొమ్ములు విడుదల చేస్తే కదా పడేది అంటూ కొందరు బ్యాంకర్లు సమాధానమిస్తున్నారు. ప్రచారంలో భాగంగా అధికార పార్టీ నాయకులు తాము వివిధ పథకాల కింద సొమ్ములు వేశామని చెబుతుంటే ఖంగుతినడం లబ్ధిదారుల వంతవుతోంది. పలు చోట్ల వైసీపీ నేతలను ప్రజలు ఇదే విషయంపై నిలదీస్తున్నారు.

ఆసరాకు..100 రోజులు

డ్వాక్రా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణ మొత్తాలను మాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మడతేశారు. దాన్ని నాలుగు విడతల్లో తీరుస్తామంటూ ప్రకటించి ఏటా కొంత మొత్తంలో నిధులను విడుదల చేయడం ఆరంభించారు. నాలుగో విడతగా నిధులను జనవరి 23న జగన్ విడుదల చేశారు. కాకినాడ జిల్లాలో 37,525 గ్రూపుల్లోని 3,76,071 మంది మహిళలకు రూ.300.74 కోట్లు, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 31,093 సంఘాలకు రూ.254.25 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 32,707 సంఘాలకు రూ.276.47 కోట్లు బటన్ నొక్కి విడుదల చేసినట్టు ప్రకటించారు. ఈ మేరకు వైసీపీ నాయకులు సమావేశాలు పెట్టి మహిళలను భారీగా తరలించి ప్రచారం చేశారు. నమూనా చెక్కులు అందించారు. నేటికీ 50 శాతం లబ్ధిదారులకు సొమ్ములు పడలేదు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా మాత్రమే నిధులు రావడంతో ఆయా వర్గాలకే సొమ్ములు పడినట్టు చెబుతున్నారు. మిగిలిన వారికి 100 రోజులైన్నా సొమ్ములు రాలేదు.

దా..రుణం.. ఏడు నెలలైంది?

బ్యాంకులు, సహకార సంఘాల నుంచి రూ.లక్ష లోపు వ్యవసాయ స్వల్పకాలిక పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలను వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తే వడ్డీ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం తిరిగి చెల్లిస్తోంది. ఏటా అక్టోబర్‌లో ఈ నిధులు విడుదల చేసేవారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న బటన్ నొక్కి విడుదల చేశారు. ఐదు నెలలు ఆలస్యంగా నిధులు విడుదల చేసినా లబ్ధిదారులకు అందలేదు. వడ్డీ రాయితీ కాకినాడ జిల్లాలో 34,270 మంది రైతులకు రూ.5.35 కోట్లు, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 35,707 మంది రైతులకు రూ. 5.37 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 30,714మందికి రూ5.86 కోట్లు సీఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. రెండు నెలలు దాటినా ఒక్కరికా రూపాయి పడలేదు.

జగనన్న విద్యాదీవెనేది..

వృత్తి విద్యా కోర్సులు, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన ద్వారా ప్రభుత్వం ఫీజుల సొమ్మును వాయిదా రూపంలో వారి తల్లుల ఖాతాలకు జమ చేస్తోంది. ఈ ఏడాది మొదటి విడతగా మార్చి 1న కాకినాడ జిల్లాలోని 41, 474 మంది విద్యార్థులకు సంబంధించి 37,196 మంది త ల్లుల ఖాతాలకు రూ.28.84 కోట్లు, అంబేడ్కర్ కోనసీమ జిల్లా లో 33,502 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ.25.80 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 31,926 మంది విద్యార్థులకు రూ.24.09 కోట్లను సీఎం జగన్ బటన్ నొక్కి తల్లుల ఖాతాలకు మళ్లించినట్టు చెప్పారు. ఈ సొమ్ములు తల్లుల ఖాతాలకు చేరలేదు. దీంతో ఎక్కడికక్కడ విద్యా సంస్థలు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తెస్తుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల అప్పులు చేసి ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి నెలకొంది. రెండు నెలలు దాటినా ఇంకా సొమ్ములు పడలేదు.

అన్నదాతకు పరిహారమేది..

సార్వా, రబీ సమయాల్లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు అదే సీజన్ ముగిసేలోగా పంట నష్టపరిహారం(ఇన్‌పుట్ సబ్సిడీ) అందిస్తామని జగన్ ప్రగల్భాలు పలికారు. కరవు కారణంగా నష్టపోయిన వారికి పరిహారం ఎగ్గొట్టారు. గతేడాది డిసెంబరులో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో సార్వా రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారందరికీ సీజన్ ముగిసేలోగా పరిహారం అందిస్తామని ప్రకటించారు. రెండు నెలలు ఆలస్యంగా మార్చి 6న కాకినాడ జిల్లాలో 13,540 హెక్టార్లలో పంటలు నష్టపోయిన 29,370 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.23.05 కోట్లు, కోనసీమ జిల్లాలో 11,669 హెక్టారలో పంటలు నష్టపోయిన 23,379 మంది రైతులకు రూ.20.25 కోట్లు, తూర్పుగోదావరి జిలాల్లో 11,854 హెక్టార్లలో పంటలు నష్టపోయిన 31,926 మంది రైతులకు 17.83 కోట్లను జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. 20 రోజులు గడిచినా పంట నష్టపరిహారం రాలేదు.

చేయూత రాలేదు



వైఎస్సార్ చేయూత ద్వారా రూ.18,500 మా ఖాతాలకు జమ చేశామన్నారు. మీటింగ్‌కు రమ్మని పిలిచి మీ డబ్బులకు జగన్ బటన్ నొక్కారు, సొమ్ములు వస్తాయని చెప్పారు. రెండు నెలలు కావస్తోంది. నేటికీ రాలేదు. బటన్ నొక్కినా నిధులు పడకపోవడం ఏంటో మరి.
వి.చక్రమ్మ, పిఠాపురం

వైఎస్ఆర్ చేయూత ఏదన్నా?

వైఎస్ఆర్ చేయూత కింద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 45-60 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన మహిళలకు ఏటా రూ.18,500 అందిస్తున్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మూడు నెలలు ముందుగానే సీఎం జగన్ బటన్ నొక్కేశారు.కాకినాడ జిల్లాలో 1,01,759 మంది మహిళలకు రూ.190.80 కోట్లు, కోనసీమ జిల్లాలో 89,619 మందికి 168.03 కోట్లు, తూర్పు గోదావరి జిల్లాలో 85,311 మందికి 159.96 కోట్లు విడుదల చేసినట్టు ప్రకటించారు. 56 రోజులు గడిచినా మహిళల ఖాతాలకు ఒక్క రూపాయి జమ కాలేదు. ఎన్నికల పుణ్యమా అని తమకు డబ్బులు ముందే ఇస్తున్నారని భావించిన మహిళలకు నిరాశే మిగిలింది.

అందని ఈబీసీ నేస్తం..

ఈబీసీ నేస్తం ద్వారా అగ్రవర్ణాల పేదలకు ఏటా రూ.15వేలు అందించే పథకం కింద సీఎం జగన్ మార్చి 14న బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. జిల్లాలో 9,516 మందికి రూ.14.27 కోట్లు, కోనసీమ జిల్లాలో 11,496 మందికి రూ.17.24 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 16,771 మందికి రూ.25.15 కోట్లు వారి ఖాతాలకు జమ చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకూ ఖాతాలకు సొమ్ములు చేరలేదు. బటన్ నొక్కి 50 రోజులు గడిచినా నేటికి అదే పరిస్థితి.

ప్రచార ఆర్భాటమే..

వివిధ పథకాల కింద బటన్ నొక్కి నిధులు విడుదల ప్రచార ఆర్భాటం కోసం తప్ప ఆయా వర్గాలకు లబ్ధి చేకూర్చాలన్నది జగన్ లక్ష్యం కాదని పలువురు విమర్శిస్తున్నారు. నిధుల విడుదలను ఎన్నికల తేదీ ముందు వరకూ నిలిపివేసి రెండు, మూడు రోజులు ముందుగా విడుదల చేసి రాజకీయంగా లబ్ధి పొందాలన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు. ఇలా చేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని తెలిసినా అదే మార్గాన్ని ఎంచుకున్నారు. ఒకవేళ ఎవరైనా అందుకు అభ్యంతరం తెలిపితే నెపాన్ని ప్రతిపక్షాలపైకి నెట్టి వేయాలని వైసీపీ నేతలు భావిస్తున్నట్టు చెబుతున్నారు. పింఛన్ లబ్ధిదారులను కష్టాలపాలు చేస్తున్నట్టే.. బటన్ నొక్కి నిధులు విడుదల చేశామని చెప్పి ఆయా పథకాల లబ్ధిదారులను జగన్ బ్యాంకులు చుట్టూ తిరిగేలా చేస్తున్నారు.

ఐదేళ్లుగా అన్నదాతకు వర్రీయే!

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)/సామర్లకోట, మే 3: ధాన్యం సేకరణ ఏటికేడు తీసికట్టే ఉంటోంది. ప్రతి సీజన్‌లోనూ ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం లక్షల మెట్రిక్ టన్నుల్లో ఉంటుంది. కొనుగోలు చేసేది తూతూమంత్రంగా వేల టన్నుల్లోనే కొనుగోలు చేసి మమ అనిపిస్తున్నారు.తాజా దాళ్వా సీజన్‌లోను ఇదే తంతు కొనసాగుతోంది.అరకొరగా సేకరించిన ధాన్యానికి సొమ్ములు జమ చేయడంలో వైసీపీ ప్రభుత్వం రైతులకు చుక్కలు చూపెడుతోంది. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలన్నీ నీటిమూటలుగా మిగిలిపోయాయి. టీడీపీ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేవి. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసినా డబ్బు ఎప్పుడు అందుతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 55,315 హెక్టార్లలో వరిసాగు ఉండగా ఈ రబీ సీజన్‌లో 4.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. అందులో 3.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సివిల్ సప్లయిస్ ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 94 శాతం కోతలు పూర్తయి ధాన్యం కళ్లాలోనూ, రోడ్లపై, మిల్లుల వద్ద ఉంది. ప్రభుత్వం ఇప్పటి వరకూ కేవలం 82,871 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. దీనికి రూ.410 కోట్లకు పైగా రైతులకు చెల్లించాల్సి ఉండగా, ఇంత వరకూ రూ.155 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇంకా రూ.255 కోట్లు పెండింగ్ ఉంది. అది కాకుండా 2.4 లక్షల టన్నుల వరకూ ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ఇదంతా ఎప్పుడు కొనుగోలు చేస్తారో తెలియని పరిస్థితి. కాకినాడ జిల్లాలో ప్రస్తుత దాళ్వా సీజన్‌లో రైతుల నుంచి 1.92 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనుగోలు చేయాలని సివిల్ సప్లయ్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించింది. శుక్రవారం నాటికి జిల్లాలో సీజన్ మొదలై నెలరో జులపైబడింది. కొనుగోలు చేసింది కేవలం 16,235 మెట్రిక్ టన్నులు మాత్రమే. రైతులకు రూ.35.48 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికి రూ.8.97 కోట్లు మాత్రమే చెల్లించారు. ఇంకా రూ.26.51 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

'తూర్పు'న రూ.255 కోట్లు.. కాకినాడలో రూ.27 కోట్లు బకాయి



ఎప్పటికి కొంటారో : బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం

నేడు కాకినాడలో చంద్రబాబు పర్యటన



కాకినాడ సిటీ, మే 3: టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం కాకినాడలో పర్యటించనున్నారు. కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారు. ఏలూరు జిల్లా నూజివీడు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 6 గంటలకు కరప మండలం నడకుదురులో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నడకుదురు జంక్షన్‌లోని కుసుమసత్య కన్వెన్షన్ హాల్‌కు చేరుకుంటారు. సాయంత్రం 6.30 గంటలకు రోడ్‌షోగా బయలుదేరి కాకినాడ సిటీ అన్నమ్మ ఘాటీ సెంటర్, జగన్నాథపురం బ్రిడ్జి మీదుగా సినిమారోడ్ సంతచెరువు సెంటర్ వద్ద ప్రజాగళం సభ ప్రదేశానికి చేరుకుంటారు. అక్కడ పార్టీ నాయకుల పరిచయాలు, పార్టీలో పలువురి చేరికలు ఉంటాయి. అనంతరం రాత్రి 8.30 నుంచి 9.55 గంటల వరకు సంతచెరువు సెంటర్‌వద్ద ప్రజాగళం సభ జరగనుంది. రాత్రి 10 గంటలకు ఏడీబీ రోడ్‌లోని కొప్పవరం జంక్షన్‌లో బస చేస్తారు. 5వ తేదీ ఉదయం 9.20 గంటలకు హెలిపాడ్ వద్దకు చేరుకుని 9.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లనున్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

- రాజ్యాంగం ఐదేళ్లుగా అపహాస్యం
- కూటమి అభ్యర్థులకే ఓటేయండి
- బీసీల ఆత్మీయ సమావేశంలో యనమల రామకృష్ణుడు

8

మూడో రోజూ విలపింఛన్
జిల్లాలో 2509 ఖాతాలు ఫెయిల్యూర్

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ మొదలై మూడు రోజులైనా ఇంకా 50 శాతం మందికి కూడా చేతికి సొమ్ము అందలేదు. మూడు రోజుల నుంచీ అవ్వాతాతలను జగన్ ముప్పుతిప్పలు పెడుతున్నారు. శుక్రవారం కూడా ఆ కష్టాలు తప్పలేదు. ఉదయమే బ్యాంకుల వద్దకు చేరుకున్న పండుటాకులు ఎండ తీవ్రతకు అల్లాడిపోయారు. బ్యాంకు ఖాతాకు ఫోన్ నెంబరు లింక్ కాకపోవడం, ఆధార్ అనుసంధానం కాకపోవడం, పాన్ కార్డు లేకపోవడం వంటి సమస్యలతో సతమతమయ్యారు. మరికొందరు చాలా ఏళ్ల కిందట సంతకాలు చేయడంతో ఇప్పుడు వారి సంతకాల్లో తేడాలు వచ్చి డబ్బులు డ్రా చేసుకోవడానికి లేకుండాపోయింది. జిల్లాలో సగం మంది లబ్ధిదారులకు కూడా సొమ్ము చేతికి అందలేదు. జిల్లాలో మొత్తం 2509 మందికి అకౌంట్ ఫెయిల్యూర్ వచ్చింది. దీంతో వారి ఖాతాల్లో సొమ్ము జమ కాలేదు. ఆ సొమ్ములు వెనక్కు ప్రభుత్వానికి వెళ్లిపోయాయి. వాటిని శనివారం సచివాలయ సిబ్బంది ఖాతాల్లో జమ చేస్తారు.ఈ తంతు రాత్రి వరకూ జరుగుతుంది. ఆదివారం బ్యాంకులకు సెలవు. దీంతో ఖాతాల్లో జమ అయిన సొమ్మును ఆయా సచివాలయాల సిబ్బంది సోమవారం డ్రా చేసి లబ్ధిదారులకు నేరుగా అందజేస్తారని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ శనివారం సచివాలయ సిబ్బంది ఖాతాల్లో జమ కాకుంటే బుధవారం వరకూ లబ్ధిదారులకు పంపిణీ చేసే అవకాశం ఉంది. నెల సమయం ఉన్నా లబ్ధిదారుల ఖాతాల స్థితిగతులపై జగన్ ప్రభుత్వం కసరత్తు చేయకుండా ఉద్దేశపూర్వకంగా వ్యవహరించడంతోనే తమకు ఈ తిప్పలు వచ్చాయని లబ్ధిదారులు వాపోతున్నారు. గత నెల మాదిరిగా సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయిస్తే ఈ బాధలు ఉండేవి కావని, ప్రభుత్వం అలా ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నారు.

నేను ఎమ్మెల్యే కావాలనేది ఆ ఇద్దరి కోరిక
కూటమి నిడదవోలు జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్



నా వెనుక ఉండి నన్ను నడిపించే నా భార్య లేదు.. నాకు ధైర్యం చెప్పే అమ్మ లేదు.. నేను ఎమ్మెల్యే కావాలనేది నా తల్లి, భార్య కోరిక.. ఆ కోరిక తీరకుండా ఇద్దరూ తరలిరాని లోకాలకు తరలిపోయారు.. ఈ ఎన్నికల ఆరంభంలో నా భార్యను .. ఆ తరువాత తల్లిని ఇద్దరినీ కోల్పోయాను.. ఒకేసారి నెల వ్యవధిలో ఇద్దరినీ కోల్పోవడం చాలా బాధగా అనిపించింది.. తట్టుకోలేక పోయాను.. ఇంటికి వెళితే ఏదో తెలియని వెలితి.. నా చుట్టూ ఎంత మంది ఉన్నా వారు లేనిలోటు తీరనిది కదా.. జనం మధ్య ఉంటేనే ఆ బాధ తెలియడం లేదు.. జనం ఆదరణతో గెలిచి వారి కోరిక తీర్చాలనేదే నా కోరిక.. గెలిచిన తరువాత కూడా ఇక్కడే ఉంటా.. మీకు సేవ చేస్తా అంటున్న నిడదవోలు నియోజకవర్గ కూటమి జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్‌తో ఆంధ్రజ్యోతి ప్రతినిధి చిట్‌చాట్.. - వివరాలు 8లో

అక్రమ మద్యంపై నిఘా ముమ్మరం చేయండి

● సెబ్ డిప్యూటీ కమిషనర్ శంకరయ్య

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యంపై నిఘా ముమ్మరం చేయాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య ఆదేశించారు. శుక్రవారం ఆయన సెబ్ నార్త్ స్టేషన్‌ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అక్రమ మద్యం, నాటుసారాపై విస్తృతంగా సోదాలు కొనసాగించాలన్నారు. క్వాలిటీ, క్వాంటిటీ కేసులపై దృష్టి సారించాలన్నారు.ఎన్నికల్లో పంపిణీ చేయడానికి మద్యాన్ని పాడుబడిన భవనాలు, రైస్‌మిల్లులు, ఇటుక బట్టీలు, గడ్డివాముల్లో నిల్వ చేస్తున్నారనే సమాచారం ఉందని..ఆ దిశగా నిరంతరం సోదాలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు.అక్రమ మద్యం, సారా కట్టడికి జిల్లాలో తీసుకుంటున్న చర్యలను ఆయనకు డీఎస్ఈవో పిట్టా సోమశేఖర్ వివరిం చారు.కార్యక్రమంలో సెబ్ అసిస్టెంట్ సూపరింటెం డెంట్ జయ మౌనిక, నార్త్, సౌత్ ఇన్‌స్పెక్టర్లు డా.ఎన్.నిక్సన్, ఎం ఎస్ఎన్ శాస్త్రి,డీటీఎఫ్ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ శంకరయ్య

6న ప్రధాని మోదీ విజయ శంఖారావం

- వేమగిరి హైవే వద్ద భారీ బహిరంగ సభ
- కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రచారం
- ఉభయ గోదావరి జిల్లాల నుంచి జనం
- 2 లక్షల మంది వస్తారని అంచనా



వేమగిరి వద్ద ఏర్పాటు చేస్తున్న భారీ వేదిక

రాజమహేంద్రవరం,మే 3(ఆంధ్రజ్యోతి)/ అర్బన్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 6న రాజమహేంద్రవరం రానున్నారు. ఆయనతో పాటు టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ హాజరవుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాజమహేంద్రవరం ఎంపీ బరిలో ఉన్నారు. నరసాపురం లోక్‌సభలో కూడా కూటమి తరఫున బీజేపీ అభ్యర్థి వర్మ పోటీ చేస్తున్నారు. అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. వీరితో పాటు కూటమి అభ్యర్థుల గెలుపు న కు ప్రజలకు పిలుపు ఇచ్చేందుకు ప్రధాన మోదీ వస్తున్నారు. తూర్పుగోదావరి,కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల పరిధి లో ఈ సభ విజయ శంఖారావం పేరిట ఇక్కడ జరగనుంది. గతే డాది మే నెలలో తెలుగుదేశం పార్టీ వేమగిరి జాతీయ రహ దారి పక్కన నిర్వహించిన మహానాడు వేదిక ఆవరణలోనే భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. గోదావరి జిల్లాల నుంచి సుమారు 2 లక్షల మంది హాజరవుతారని నేతలు చెబు తున్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వేమగిరిలో ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ జరుగుతుందని ప్రోగ్రాం ఇన్‌చార్జి కోడూరు లక్ష్మీనారాయణ, కో ఆర్డినేటర్ కాశీ విశ్వనాథరాజు వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ విజయ శంఖారావం పేరుతో ఆ రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు వేమగిరి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలంలో జరిగే బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, దత్తు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు చర్యలు

రాజమహేంద్రవరం, మే 3(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ వేమగిరిలో బహిరంగ సభకు హాజరవుతున్న సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. 6న ఉదయం 6 గంటల నుంచే ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఎస్పీ జగదీశ్ తెలిపారు. గుండుగొలను, తాడేపల్లిగూడెం నుంచి వచ్చే వాహనాలు నల్లజర్ల-దేవరపల్లి-గామన్ బ్రిడ్జి-దివాన్ చెరువు మీదుగా విశాఖ వెళ్లాలన్నారు. జొన్నాడ నుంచి మం డపేట, రామచంద్రాపురం, కాకినాడ మీదుగా వాహనాలు కత్తిపూడిలో జాతీయ రహదారికి చేరుకోవాలని తెలిపారు. అలాగే కత్తిపూడి నుంచి వచ్చే వాహనాలు పిఠాపురం, కాకి నాడ,రామచంద్రాపురం గుండా జొన్నాడ చేరుకొని విజయ వాడ వైపు వెళ్లాలన్నారు. జిల్లా పరిసర ప్రాంతాల నుంచి వేమగిరి మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు ధవళే శ్వరం, ఐఎల్‌టీడీ జంక్షను, కోటిపల్లి బస్టాండ్..కేశవరం, ద్వారపూడి, మండ పేట, రామచంద్రాపురం మీదుగా కాకినాడ.. పెరవలి జంక్షన్, సమిశ్రగూడెం,విజ్జేశ్వరం, కొవ్వూరు, గామన్ బ్రిడ్జి..రాజానగరం, ద్వారపూడి, మండపేట, అలమూరు, జొన్నా డ,రావులపాలెం.. దివాన్ చెరువు, గామన్ బ్రిడ్జి,కొవ్వూరు,విజ్జేశ్వరం, పెరవలి,రావులపాలెం గుండా ప్రయాణించాలని పేర్కొన్నారు.ట్రాఫిక్ మళ్లింపును అనుసరించి వాహనాలు ప్రయాణించాలని,వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈవీఎంలలో బ్యాలెట్ పత్రాలు జోడింపు

రాజమహేంద్రవరం సిటీ, మే 3: జిల్లాలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఈవీఎం యూనిట్స్ లో బ్యాలెట్ పత్రాలు జోడించే కమిషనింగ్ ప్రక్రియ ఆయా నియోజకవర్గాల పరిధిలో నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి మాధవీలత తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఆర్వో ఎన్‌తేజ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రక్రియను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో ఉన్న 1577 పోలింగ్ కేంద్రాల కోసం 1895 బ్యాలెట్ యూనిట్స్ , 1895 కంట్రోల్ యూనిట్స్ , 2050 వివి పాట్స్ కమిషనింగ్ చేయడం జరిగిందన్నారు. అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్స్‌లో బ్యాలెట్ పత్రాలు జోడించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 21 బెల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో కమీషనింగ్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. అనపర్తిలో 228 పోలింగ్ కేంద్రాలకు 273 బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్స్ , 296 వీవీ పాట్స్ , రాజానగరంలో 216 పోలింగ్ కేంద్రాలకు 259 బ్యాలెట్ యూనిట్స్, 259 కంట్రోల్ యూనిట్స్ , 280 వీవీ పాట్స్, రాజమహేంద్రవరం సిటీలో 237 పోలింగ్ కేంద్రాలకు 285 బ్యాలెట్ యూనిట్స్ ,285 కంట్రోల్ యూనిట్స్, 310 వీవీ పాట్స్‌రాజమహేంద్రవరం రూరల్‌లో 267 పోలింగ్ కేంద్రాలకు 324 బ్యాలెట్ యూనిట్స్, 324 కంట్రోల్ యూనిట్స్, 348 వీవీ పాట్స్, కొవ్వూరులో 176 పోలింగ్ కేంద్రాలకు 211 బ్యాలెట్ యూనిట్స్211 కంట్రోల్ యూనిట్స్228 వీవీ పాట్స్, నిడదవోలులో 205 కేంద్రాలకు 246 బ్యాలెట్ యూనిట్స్, 246 కంట్రోల్ యూనిట్స్, 266 వీవీ పాట్స్, గోపాలపురంలో 248 కేంద్రాలకు 297 బ్యాలెట్ యూనిట్స్, 297 కంట్రోల్ యూనిట్స్ , 322 వీవీ ప్యాట్స్ కమిషనింగ్ చేసినట్టు మాధవీలత తెలిపారు.

ఇంటర్వ్యూ

నేను ఎమ్మెల్యే కావాలనేది.. నా తల్లి, భార్య కోరిక



వారిద్దరూ మన మధ్యన లేరు..
చాలా బాధగా ఉంది..
గోదారి నీళ్లతో నిడదవోలు ప్రజల దాహార్తి తీరుస్తా
మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి
చినకాశీరేవుకు వంతెన నిర్మిస్తా

ఆంధ్రజ్యోతితో

నిడదవోలు ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్

ప్రశ్న: మీ ప్రచారం ఎలా ఉంది. ప్రజల స్పందన ఏంటి?

జ. ప్రచారం ఉధృతంగా, అద్భుతంగా సాగుతోంది. ఎక్కడకెళ్లినా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. ప్రజలు మార్పు కోరుతున్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాలకు విసిగివేసారిపోయారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటూ ఏదీ జరగలేదు. ప్రజల మాటల్లోనే కాదు. కంటికి కూడా ఇక్కడి సమస్యలు కనిపిస్తున్నాయి. 2014 నుంచి 2019వరకూ ఇక్కడ టీడీపీ కల్పించిన మౌళిక సదుపాయాలు తప్ప ఇంకేమీ కనిపించడంలేదు. చంద్రబాబు అనుభవం. పవన్‌కల్యాణ్ ఆలోచన, బీజేపీ సహకారం బాగా ఉపయోగకరం. 18ఏళ్లు నిండిన ప్రతీ ఆడబిడ్డకు నెలకు రూ.1500 సహకారం, 50ఏళ్లకే పింఛను, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం పథకాలు ప్రజల్లో ఉత్సాహాన్ని కల్పించాయి. నిరుద్యోగులకు భృతి, రైతులకు ఆర్థిక సాయం, స్వయం ఉపాధి పథకాలు ప్రజలకు ఉపయోగపడతాయి.

ప్రశ్న: టీడీపీ శ్రేణుల సహకారం ఎలా ఉంది?

జ. సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ శ్రేణులన్నీ కలసి, ఐక్యంగా గెలుపు లక్ష్యంగా పనిచేస్తున్నాయి. చంద్రబాబు సీఎం కావడం, ఓట్లు చీలకుండా చేసి, వైసీపీ దుర్మార్గ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలనే పవన్‌కల్యాణ్ సంకల్పం నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. టీడీపీ సీనియర్ నేత బూరుగుపల్లి శేషారావు తానే అభ్యర్థిగా భావించి పనిచేస్తున్నారు. ఎంపీ అభ్యర్థిగా ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి ఉండడంతో మాకు మరింత బలం పెరిగింది.

ప్రశ్న: ఇక్కడి ప్రజలు ఏ సమస్యలు చెబుతున్నారు? మీరు గుర్తించినవేంటి?

జ: నియోజకవర్గం గోదావరి పక్కనే ఉన్నా ప్రజల దాహార్తి తీరడం లేదు. బోర్లు మీద ఆధారపడుతున్నారు. వారికి గోదావరి నీళ్లనందించాలి. నిడదవోలు టౌన్‌లో క్రీడాకారులు మినీస్టేడియం కోరుతున్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చి మొదలెట్టలేదు. నేను పూర్తి చేస్తాను. ఇక్కడ పవిత్రమైన చినకాశీ రేవు ఉంది. 40 ఆలయాలున్నాయి. భక్తులు దర్శనానికి వెళ్లడానికి ఇక్కడ వంతెన అవసరం. వైసీపీ తూతూమంత్రంగా శంకుస్థాపన చేసి వదిలేసింది. దానిని పూర్తి చేస్తాం. ఆర్వోబీని పూర్తి చేసి, రాకపోకలకు రైల్వే ట్రాక్ ఇబ్బంది లేకుండా చేయాలి. వరి రైతులు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వాణిజ్య పంటలకు మద్దత ధర ఇవ్వాలనే ఆలోచన కూడా చేయాలి. చేపల చెరువుల అభివృద్ధి కూడా అవసరం.

ప్రశ్న: మీ భార్య, తల్లి మృతిని తట్టుకుని ఎలా ముందుకు వెళుతున్నారు?

జ: ఒక్కసారిగా మౌనంగా ఉండిపోయారు. కొద్ది సేపటికి తేరుకుని, నా జీవిత భాగస్వామి అనారోగ్యంతో ప్రాణాలు విడిచింది. ప్రచారంలో ఉండగా అమ్మ చనిపోయింది. తట్టుకోలేకపోయాను. నేను ఎమ్మెల్యే కావాలనేది వాళ్లద్దరి కోరిక. ప్రజాసేవ అంటే నా భార్యకు బాగా ఇష్టం. అమ్మ రాజమండ్రి ఎమ్మెల్యేగా పనిచేసిన పోతుల వీరభద్రరావు కుమార్తె. అందువల్ల నన్ను ఎమ్మెల్యేగా చూడాలనుకునేది. మనస్సు దిటవు చేసుకుని, ధైర్యం తెచ్చుకుని ముందుకు వెళుతున్నాను.

ప్రశ్న: వేరే ప్రాంతం నుంచి వచ్చిన మీరు ఇక్కడ మంచి పేరు ఎలా తెచ్చుకున్నారు?

జ: అది నా అదృష్టం. అందరి నోటా దుర్గేష్ మంచోడని వినిపించడం, ఎన్నికలకు ముందే విజయం సాధించినంత ఆనందంగా ఉంది. నాది నిజాయతీతో కూడిన రాజకీయం, ప్రజాసేవ పట్ల నిబద్ధత. ఇక్కడి ఓటర్లు నన్ను నమ్మారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయను. అన్ని సామాజిక వర్గాలతో కలసి ఉంటాను. జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణుల ఐక్యతతోపాటు ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు. విజయం సాధిస్తాను. (రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

రాజరాజేశ్వరికి పంచామృతాభిషేకాలు



కొవ్వూరు, మే 3: మండలంలోని ఆరికిరేవుల గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ఠ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి పంచామృత అభిషేకాలు, సహస్ర కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో గుత్తా వెంకట కృష్ణ, చావా రంగారావు, యనమదల రామారావు, పోతుల ఏకోనారాయణ, యనమదల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

- రాజ్యాంగం ఐదేళ్లుగా అపహాస్యం పాలు
- ప్రజల భూములపై సీఎం జగన్ కన్ను
- అందుకే రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు



యనమల రామకృష్ణున్ని సత్కరిస్తున్న మద్దిపాటి తదితరులు

గోపాలపురం, మే 3: రాజ్యాంగం ఇచ్చిన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రజలపై ఉందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన గోపాలపురంలో శుక్రవారం జరిగిన బీసీల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కల్పించింది రాజ్యాంగమని, అటువంటి రాజ్యాంగం ఐదేళ్లుగా అపహాస్యం పాలవుతుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. రాష్ట్రంలోని విధ్వంస, అరాచక పాలనను అంతమొందించా లంటే ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. రాష్ట్ర, దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. అంబాని ఓటు వేసినా సామాన్యుడు ఓటు వేసినా దాని విలువ ఒకటేనన్నారు. అంబాని ఓటు వెయ్యడని కోట్లు మాత్రం కూడగడతాడని, ఓట్లు వేసే సామాన్యులు మాత్రం పేదరికంలో మగ్గిపోయే దుస్థితి జగన్ పాలనతో రుజువైందని యనమల అన్నారు. గంగవరం పోర్టు, అదానికి కట్టబెట్టడంతో పాటు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ప్రభుత్వ కార్యాలయాలు, వాటి ప్రాంగణాలను తాకట్టుపెట్టారని అన్నారు. అంతటితో ఆగకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజల భూములపై జగన్ కన్నేశాడని అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలులోకి తెచ్చి రైతుల భూముల చుట్టూ జగన్ భూరక్ష అనే సర్వే రాళ్లు వేయించుకున్నాడని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేసింది చాలని జగన్‌రెడ్డి ధనదాహానికి చిన్నాచితక, ముసలిముతక బలైపోయారని అన్నారు. పన్నుల భారం తట్టుకోలేక ఇదేమని ప్రశ్నించిన ప్రజలపై అక్రమ కేసులు పెట్టి అణగదొక్కేందుకు పోలీసులను వాడుకుంటున్నారని ఆరోపించారు. నవరత్నాల పేరుతో ప్రజలకు నవరంధ్రాలు చేసి ప్రజల రక్తాన్ని తాగే జలగలా జగన్ తయారయ్యాడని తీవ్రంగా విమర్శించారు. ఐదేళ్ల పాలనలో దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అన్నారు. టీడీపీతోనే బీసీల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. ఐదేళ్లలో టీడీపీకి వెన్నుదన్నుగా ఉన్న బీసీలను జగన్‌రెడ్డి అణగదొక్కాడని అన్నారు. గోడకు కొట్టిన బంతిలా బీసీలు పుంజుకుని టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేవరకు నిరంతరం శ్రమిం చాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు అనే వజ్రాయుధాన్ని విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి సంక్షేమం సమపాలల్లో నడిపించే సైకిల్ గుర్తుకు, కమలం గుర్తుకు ఓట్లు వేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జ్ సువర్ణరాజు, షేక్ మీర, టీడీపీ మండ లాధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ, వేముల నాగరాజు, గోపాలపురం, దేవర పల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాల టీడీపీ, జనసేన, బీజేపీ మండలాధ్యక్షులు, అనుబంధ కమిటీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు ప్రాధాన్యమివ్వాలి

మాజీ మంత్రి పితానిని కలిసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు

చాగల్లు, మే 3: బలహీన వర్గాల వారికి రాబోయే కూటమి ప్రభుత్వంలో సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు, కార్యకర్తలు కోరారు. చాగల్లు నుంచి వారు కొమ్ముచిక్కాల గ్రామం వెళ్లి మాజీ మంత్రి, బీసీ రాష్ట్ర నాయకుడు పితాని సత్యనారాయణను ఆయన స్వగృహంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఆయన గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ బీసీలను వాడుకుని మోసగించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిజరూపమని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు, విధులు, కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడ లేకుండా ఆశల పల్లకి ఎక్కించి వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో జగన్‌కి తగిన గుణపాఠం చెబుతారన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారం ఇచ్చిన పార్టీ టీడీపీ అని అన్నారు. చంద్రబాబు ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టోలో బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తున్నారని చెప్పారు. రాజకీయంగా దాడులు చేసే వారిని కఠినంగా శిక్షిస్తారని పితాని అన్నారు. ప్రభుత్వ విధానాలు వల్ల రాష్ట్రంలో బీసీలు విదేశీ ఉన్నత విద్యకు దూరమయ్యారని, పరిశ్రమలు, వ్యాపార వర్గాలకు సబ్సిడీలు లేకుండా చేసింది వైసీపీ ప్రభుత్వమని అన్నారు. స్వయం ఉపాధి అవకాశాలను నాశనం చేసిందని విమర్శించారు.

కూటమి గెలుపు ఖాయం

ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి.. టీడీపీలో చేరికలు



గౌరీపట్నంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో మద్దిపాటి

దేవరపల్లి, మే 3: గోపాలపురం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను ఘన విజయం సాధించడం ఖాయమని, అన్ని గ్రామాల్లోనూ వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు జరుగుతున్నాయని మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. మండలంలోని గౌరీపట్నంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు దాపర్తి సోమరాజు, ముళ్ళపూడి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఎం.సత్యనారాయణ, కే.సత్యనారాయణ, వైసీపీ నాయకులు చెరుకూరి శివరామకృష్ణ, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, ఆంద్రూ శ్రీనివాసరావు తదితర 100 కుటుంబాలకు చెందిన వారు వైసీపీ నుంచి శుక్రవారం టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా మద్దిపాటి మద్దిపాటి మాట్లాడుతూ గౌరీపట్నంలో భారీ మెజారిటీ సాధిస్తామని, సైకిల్, కమలం గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ మాట్లాడుతూ తాతయ్య ఎన్టీఆర్ ఆశయ సాధనకు పని చేస్తామన్నారు. తమ తల్లిని అఖండ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకురాలు నిర్మలాకిషోర్, ఆంద్రూ అనీల్, కొఠారు ధ్రువకాంత్ పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా : దుర్గేష్

నిడదవోలు, మే 3: విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జనసేన-టీడీపీ-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం నిడదవోలులో జరిగిన విశ్వ బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో విశ్వబ్రాహ్మణుల సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట సత్తెమ్మను దర్శించుకున్న ఐఆర్ఎస్ అధికారి



పండితుల ఆశీర్వాదం అందుకొటున్న ఎన్నికల అబ్జర్వర్ రోహిత్‌నాగర్

నిడదవోలు, మే 3: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో కోట సత్తెమ్మను శుక్రవారం నిడదవోలు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు, ఐఆర్ఎస్ అధికారి రోహిత్ నాగర్, డీఎస్‌డీవో కె.కిషోర్‌కుమార్ తదితర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం వేద ఆశీర్వాదాలు అందజేసినట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

'నూరు శాతం ఓట్లు కూటమికే'

రాజమహేంద్రవరం సిటీ మే 3: రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో ఈనెల 2న జరిగిన హోమ్ ఓటింగ్‌లో 199 మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారని, అయితే జగన్ ప్రభుత్వ పాలనలో విసుగు చెంది ఉండడంతో నూరు శాతం ఓట్లు కూటమికే వస్తాయని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. టీడీపీ ఎన్నికల కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ఉమ్మడి మెనిఫెస్టోలో అంశాలు అన్నివర్గాల ప్రజలకు మంచి భవిష్యత్తును ఇస్తాయన్నారు. ఈనెల 8న జరిగే రెండో దఫా హోమ్ ఓటింగ్‌లోను, పోస్టల్ ఓటింగ్‌లోను, 13న జరిగే పోలింగ్‌లోను కూటమికి అత్యధిక ఓట్లు పడతాయన్నారు. పింఛన్ల విషయంలో వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేసిందన్నారు. లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయాలని ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినాటి నుంచి కోరుతున్నామన్నారు.

కూటమితోనే మహిళల అభివృద్ధి

మునిసిపల్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ రాధారాణి



కూటమి తరపున ప్రచారంలో రాధారాణి

కొవ్వూరు, మే 3: మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కూటమి అధికారంలోకి రావాలని మున్సిపల్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. కొవ్వూరు 19 వార్డులో శుక్రవారం ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కూటమి మేనిఫెస్టోను వివరిస్తూ కూటమికి పట్టంగట్టాలని ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిలారి వీరవెంకటలక్ష్మి, పొట్రు తులసీధనలక్ష్మి, కె.నవ్య, మాదిరెడ్డి సతీష్, బర్ల శ్రీనివాస్, బొబ్బిలి పేర్రాజు, యార్లగడ్డ వీరభద్రరావు పాల్గొన్నారు.

మోర్తలో అక్రమ మద్యం పట్టివేత

ఉండ్రాజవరం, మే 3: మండలంలోని మోర్త గ్రామంలో దాడులు నిర్వహించి 8 బాటిల్స్ అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈబీ సీఐ కె.వీరబ్రహ్మం శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన మహేష్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్టు చెప్పారు. దాడుల్లో ఎస్ఐ ఆర్.దొరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిపాటికి నాయీబ్రాహ్మణుల సంఘీభావం

దేవరపల్లి, మే3: మండల నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మోటర్‌సైకిల్ ర్యాలీ చేసుకుంటూ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజును నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపినట్టు నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియం శ్రీనివాసరావు, మండలాధ్యక్షుడు సత్తిబాబు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి తామంతా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జగతి పరమేశ్వరరావు, కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో ప్రజా సంక్షేమం

గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్

గోపాలపురం, మే 3: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద, మధ్యతరగతి కుటుంబాలు సంక్షేమంతో ఉంటాయని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్ అన్నారు. శుక్రవారం మండలంలోని సాగిపాడు, దొండపూడి, రాజంపాలెం, హుకుంపేట, గంగోలు, రామపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అన్నిరంగాల అభివృద్ధికి కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీని అంతమొందించాలని మోదీ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రామ్మోహనరావు, సతీష్‌బాబు, గన్ని నర రామానాయుడు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, కొలూరి బాబాజీరావు, సూరిబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొవ్వూరు: కొవ్వూరులోని బ్రిడ్జిపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ప్రచారంలో సీఐటీయూ నాయకులు ఎం.సుందరబాబు, గంధం బాబ్జి, కొయ్యా వెంకట్రావు, పాలకుర్తి ప్రభాకర్, గుమ్మాపు జాన్, ఎస్.రాజు, ఎం.నాగాంజనేయులు, ఎ.మోహనరావు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

కొవ్వూరు, మే 3: కొవ్వూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్‌ల చాంబర్ జిల్లా అధ్యక్షుడు పాలడుగుల లక్ష్మణరావు కుమార్తె స్వాతి జన్మదినం సందర్భంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిడిపి గ్రామానికి చెందిన ఎలుగంటి వెంకట్రావు వైద్య ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కలగర వెంకట్రావు, యనమదల సుబ్రహ్మణ్యం, ఉప్పులూరి రామకృష్ణ, పెనుమాక జయరాజు, ఎండీ హుస్సేన్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే పేదల బతుకుల్లో మార్పు

● టీడీపీ-జనసేన-బీజేపీ నిడదవోలు అభ్యర్థి దుర్గేష్



నడిపల్లిలో దుర్గేష్, శేషారావుకు హారతులిస్తున్న మహిళలు

పెరవలి, మే 3: రాష్ట్రం బాగుపడాలన్నా, పేదల బతుకులు ఉన్నతంగా మారాలన్నా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని టీడీపీ-జనసేన-బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి కందుల దుర్గేష్, టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు అన్నారు. మండలంలోని నడిపల్లి, నడిపల్లి కోట, కానూరులో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు జరిపే మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో భోగవల్లి ప్రసాద్, అతికాల శ్రీను, పిప్పర రవి, అబ్బిశెట్టి సత్తిరాజు, చిట్టూరి వెంకటనారాయణ, ముళ్ళపూడి రాజేంద్ర ప్రసాద్, శ్రీరాములు, వాకలపూడి వీర్రాజు, ఈద్పుగంటి నారాయన, కోలా సీతయ్య నాయుడు పాల్గొన్నారు.



టీడీపీ సీనియర్ నాయకుడు రామారావుకు ఆత్మీయ పలకరింపు

ఉండ్రాజవరం: కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పసలపూడిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల, అభిమానులు ఆధ్వర్యంలో అభ్యర్థి దుర్గేష్ కుమార్తె ఈలి శ్రీరంగప్రియ, అల్లుడు ఈలి సత్యేంద్ర ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పాలనకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేకు గాజు గ్లాసు గుర్తు, ఎంపీకి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సింహాద్రి రామకృష్ణ, బలుసు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం రూరల్, మే 3: ఎండ తీవ్రతను దృష్టిలో వుంచుకొని ప్రజలు వడదెబ్బకు లోను కాకుండా జగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు చెప్పారు. బొమ్మూరులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 15 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు సంబంధించి సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రతను బట్టి ఓఆర్ఎస్ క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. ఇన్నీస్‌పేట యూపీఎస్సీ ఏరియాలో ఆడపిల్లలకు భ్రూణ హత్యలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ల్యాబ్ టెస్టులు, ఓపీ సేవలు పెంచాలని, వైద్యులు అందుబాటులో వుండాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ హరిప్రసాద్, నమ్మికుమార్, సీహెచ్‌వో శర్మ, సూపర్ వైజర్ ప్రసాద్, శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుతో మార్పుకు నాంది పలకాలి : మద్దిపాటి



గోపాలపురం, మే 3: ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు ద్వారా భావితరాల మార్పుకు నాందిపలకాలని కూటమి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ఆయన శుక్రవారం వేలచింతలగూడెం, పెద్దాపురం, చిట్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీతో రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదిలిపోతుందన్నారు. దుర్మార్గ పాలనను తరిమికొట్టేందుకు ఇక మిగిలింది పది రోజులేనని, ప్రజలంతా పోరాట స్ఫూర్తితో ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. కార్యక్రమంలో పురందేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్, బొల్లిన నిర్మల కిషోర్, జనసేన ఇన్‌చార్జి సువర్ణరాజు, రొంగలి సత్యనారాయణ, రాము, జగదీష్, నాగేంద్ర, గన్నమనేని చిట్టిబాబు, మురళీ, కొర్లపాటి అన్నవరం, ఇల్లూరి రాముతోపాటు జనసేన, టీడీపీ, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రం ద్వితీయ వార్షికోత్సవం



లక్ష్మీపురంలో హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

దేవరపల్లి, మే 3: లక్ష్మీపురంలో హరిహర క్షేత్రం ద్వితీయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. లక్ష్మీగణపతి స్వామికి గరిక పూజ, ఉమారామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం, అలివేలు మంగా పద్మా వతి సమేత వెంకటేశ్వరస్వామికి తులసీ పత్రితో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీగణపతి హోమం, రుద్ర హోమం, నారా యణ హోమం, సుదర్శన హోమం నిర్వహించారు. పోనంగి లక్ష్మీపతి శర్మ దంపతులు, దోనేల్లి మధుబాబు దంపతులు పీటలపై కూర్చొని పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం జరిగిన భారీ అన్నసమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పందలపాకలో యువకుడి ఆత్మహత్య

బిక్కవోలు, మే 3: మండలంలోని పందలపాకలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ పి.బుజ్జిబాబు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పెరుమాళ్ల సురేష్(36) భార్యతో గొడవ పడి నాలుగు నెలలుగా దూరంగా వుంటున్నాడని, గురువారం రాత్రి భార్య అద్దెకు వుంటున్న ఇంటి వద్ద ఖాళీ స్థలంలో వున్న చెట్టుకు ప్లాస్టిక్ తాడుతో ఉరి పోసుకుని చనిపోయాడు. దీనిపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

రాజమహేంద్రవరం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు



రంభ థియేటర్ సెంటర్‌లోని ఓ హోటల్లో దోసెలు వేస్తున్న గిడుగు

రాజమహేంద్రవరం సిటీ, మే 3: కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం సాధ్యమౌతుందని రాజమహేంద్రవరం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజమహేంద్రవరం రంభ థియేటర్ విజిటబుల్ మార్కెట్‌లో రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ కూరగాయలు అమ్మే రైతులను, వ్యాపారస్థులను కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీల మెనిఫెస్టో కరపత్రాలను వారికి అందించారు. అనంతరం రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళారి వ్యవస్థ లేదని, రైతులకు గిట్టుబాటు ధర వచ్చేదన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కోల్డ్ స్టోరేజీ తెస్తామన్నారు. అనంతరం ఆ సెంటర్‌లో ఓ హోటల్‌కి వెళ్లిన గిడుగు, వెంకట్ వారితో మాట్లాడారు. దోశలు వేస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. శుక్రవారం సందర్భంగా మసీదుకు వెళ్లారు. అక్కడ నమాజ్ చేసి బయటకు వచ్చి ముస్లింలను కలిసారు. మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడివుందన్నారు. ఎంపీగా తనకు, సిటీ ఎమ్మెల్యేగా వెంకట్‌లకు హస్తంగుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో కె.శ్రీనివాస్, కె.రవి, కొత్తూరి శ్రీనివాస్, బెజవాడ రంగా, చింతాడ వెంకటేశ్వరరావు, లీలావతి, షాహింషా, యిజ్జరౌతు విజయలక్ష్మి, తారకేష్ శెట్టి ప్రతాప్, నాగార్జున పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తు

- టీడీపీ సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు
- కొవ్వూరు, చాగల్లులో కూటమి అభ్యర్థుల ప్రచారం



కొవ్వూరు మండలంలో రోడ్‌షో నిర్వహిస్తున్న కూటమి అభ్యర్థులు

కొవ్వూరు/ చాగల్లు, మే 3: రాష్ట్ర భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుతో మీ ముందుకు వస్తున్నాయని టీడీపీ సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు అన్నారు. కొవ్వూరు మండలంలో దొమ్మేరు గ్రామం నుంచి శుక్రవారం కూటమి అభ్యర్థులు రోడ్ షో నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి అచ్చిబాబు కొవ్వూరు, చాగల్లు మండలాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కొవ్వూరు మండలం దొమ్మేరులో ప్రారంభమయిన రోడ్ షో కాపవరం, పంగిడి గ్రామాల మీదుగా చాగల్లు మండలం చేరుకుని మీనానగరం, నెలటూరు, గౌరుపల్లి, మల్లవరంలో చంద్రవరం, దారవరం, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం, ఎస్.ముప్పవరం, ఊనగట్లు, కలవలపల్లి, చిక్కాలపాలెం, చిక్కాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సాగింది. కూటమి అభ్యర్థులకు అడుగడున ప్రజలు, మహిళలు హరతులిచ్చి బ్రహ్మరథం పట్టారు. మూడు పార్టీల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని మోటారుసైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని పురందేశ్వరి అన్నారు. ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్ గుర్తుపై, పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని అచ్చిబాబు కోరారు. మల్లవరంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు లకంసాని రామకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిని పెండ్యాల అచ్చిబాబు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, సుంకర సత్తిబాబు, చాగల్లులో ఆళ్ల హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్, అల్లూరి విక్రమాదిత్య, కరుటూరి సతీష్, కొఠారు అశోక్ బాబా, ఆళ్ల వెంకట సత్యనారాయణ, కోడూరి శ్రీనివాసరావు, సర్పంచ్ యడ్లపల్లి ఉమారజని, తాళ్ళూరి హరిశ్చంద్రప్రసాద్ నందిగం శ్రీను, డాక్టర్ డీవీ కృష్ణ పాల్గొన్నారు.